# వీళ్లు మారరూ..?

2లో..



**ఓటింగ్‌కు ముందుకు రాని సిటీ ఓటర్లు**

**పట్టణ ప్రాంతంలో తగ్గిన ఓటింగ్ శాతం**

**పోలింగ్‌పై పోస్టుమార్టం**

**బూత్‌ల వారీగా లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు**

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** పట్టణ ప్రజలు ఓట్లు వేయడానికి అంతగా ఆసక్తి చూపలేదు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో అత్యల్పంగా వరంగల్ పశ్చిమలో 52.68 శాతం పడగా, అత్యధికంగా స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)లో 78.77 శాతం నమోదైంది. ఏజెన్సీ ప్రాంతాల కన్నా పట్టణవాసులు ఓటు వేయడానికి ఆసక్తి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 15, మే 2024 | 16 పేజీలు


8 పేజీలో



# అకాల వర్షం అపార నష్టం

**నేలరాలిన వరిపంట**

**తడిచి ముద్దయిన మొక్కజొన్న**

**నేలకూలిన విద్యుత్ స్థంబాలు**

**కంటతడి పెట్టుకున్న అన్నదాత**



*నల్లబెల్లి, ప్రభాతవార్త*

మరోమారు రైతులపై ప్రకృతి ఆగ్రహం చూపించి, గాడుపు దుమారం అకాల రాళ్ల వర్షంతో భారీ నష్టం వాటిల్లి అన్నదాతను కంటతడి పెట్టించిన వైనం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి, రాంపూర్, గుండ్ల పహాడ్, బజ్జుతండా గ్రామాలలో చోటు చేసుకుంది. మండలంలోని మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో సుమారు 40 నిమి షాల పాటు మేడపల్లి, రాంపూర్, బజ్జుతండా గుండ్లపహా డ్ గ్రామాల్లో గాడుపు దుమారంతో పాటు అకాల వడగండ్ల వానతో

- **ఇండియా కూటమి వైపే ప్రజలు మొగ్గు చూపారు**
- **దేశ సంపదను ప్రజలకు సమానంగా పంచుతాం**
- **డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**
- **ధన్వాడ దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు**



2లో..

# కాంగ్రెస్‌కే అత్యధిక... పార్లమెంట్ స్థానాలు..!

*కాటారం, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రజలు ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని, రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్‌నే కైవసం చేసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవంలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు ఎమ్మెల్యేలతో కలసి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు వారికి ఆలయ శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం

# బాక్సుల్లో అభ్యర్థుల.. భవితవ్యం

2లో..

**పెరిగిన ఓటింగ్ శాతంతో ఎవరికి లాభం**

**ఎవరి లెక్కలు వారివే...**

**గెలుపుపై ధీమాతో ప్రధాన పార్టీలు**

*ప్రభాతవార్త ప్రతినిధి హన్మకొండ:*

ఈ నెల 13న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన అధికార కాంగ్రెస్, కమలం పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు హోరాహోరి ప్రచారం నిర్వహించి పోటీపడగా ఓటర్లు మాత్రం ప్రజాభిప్రాయాన్ని బాక్సుల్లో భద్రపరిచారు.

స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమై ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపి స్థానాలు ఉండగా 14 పక్కా గెలుస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ చెబుతుండగా 6 నుంచి 8కి పైగా గెలుస్తామని కమలం పార్టీ, రెండు పార్టీలకు ధీటుగా బిఆర్ఎస్ పార్టీ సైతం తాము 8 నుండి, పది స్థానాలు గెలు స్తామని మూడు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కాగా కొన్ని పార్లమెంట్ నియోజక వర్గాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ గట్టిపోటి ఇవ్వగా మెజార్టీ పార్లమెంట్ స్థానాల్లో మాత్రం బిజెపి పార్టీ డీ అండే డీ అని గట్టి పోటినిచ్చింది కాగా



చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన ఓరుగల్లు పార్లమెంట్ స్థానంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ హోరాహోరిగా తలపడినప్పటికి పోటీ మాత్రం అధికార కాంగ్రెస్, కమలం పార్టీల మధ్యనే ఉంటుందనే చర్చ ఓరుగల్లులో బలంగా వినపడుతుంది. ఓరుగల్లు పార్లమెంట్ పరిధిలో 7 నియోజకవర్గాలు ఉండగా ఏడు నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండటం కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు కలిసి వస్తుం దని రాజకీయ విశ్లేషకులు సైతం భావి స్తున్నారు. ముఖ్యంగా భూపా లపల్లి, పరకాల, ఘన్‌పూర్ పాలకుర్తి,



# పట్టా భూముల పేరుతో ఇసుక అక్రమ రవాణా

**అనుమతులు లేకుండా అడ్డగోలు తోలకాలు**

**అక్రమార్కులకు అధికారులే అండ దండ**

*ములుగు క్రైమ్, ప్రభాతవార్త :*

పట్టా భూముల్లో ఇసుక మేటలో తొలగింపు పేరుతో ఇసుక అక్రమ రవాణా భారీగా జరుగుతుంది. గోదావరి లోతట్టు ప్రాంతంలోని భూముల్లో వరదలు వచ్చినప్పుడు ఆయా భూముల్లో ఇసుక మేటలు వేయడం సహజం. అయితే ఈ ప్రాంతంలో ఇసుకమేటలో ఉన్న రైతుల నుంచి కొందరు ఇసుక మాఫీయా అడ్డదారిలో లీజుఉ తీసుకొని ఇసుక దందాను నడిపిస్తున్నారు. పేరుకు రెండు ఎకరాలు రైతులు వద్ద తీసుకొని అది అలాగే ఉంచి పక్కనే ఉన్న గోదావరిలో ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు.



16 పేజీలో

# బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

**మొదటి పేజీ తరువాయి :**

పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో హస్తం హవా కొనసాగింది. వరంగల్ పశ్చిమ, తూర్పు, పట్టణ విలీన గ్రామాల్లో మాత్రం బిజెపి పార్టీ వైపు యువత మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. కాగా గత పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం 64శాతం పైచిలుకు ఉండగా ఈ సారి 67 పైచిలుకు శాతం ఓట్లు పోలైనాయి. కాగా మూడు శాతం ఓటింగ్ పెరగడంతో పెరిగిన ఓటింగ్ శాతం వలన ఏ పార్టీ లాభపడుతుందో వేచిచూడాల్సిందే.

**-ఓరుగల్లు ఓటరు కాంగ్రెస్ వైపేనా...?**

ఈసారి జరిగిన ఎన్నికల్లో మూడు పార్టీలు హోరాహోరిగా తలపడినప్పటికి ఓరుగల్లు ఓటరు మాత్రం హస్తం పార్టీ వైపే మొగ్గ చూపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. లక్షాయాభై నుండి రెండు లక్షల మెజార్టీతో తాము గెలువబోతున్నామని కాంగ్రెస్ నేతలు, అభ్యర్థి కడియం కావ్య ధీమా వ్యక్తం చేస్తుండగా, కమలం పార్టీ సైలెంట్ ఓటుతో





తాము గెలువబోతున్నామని బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ సైతం ధీమాతో ఉన్నారు. బిఆర్ఎస్ సైతం తాము రెండో స్థానంలో హస్తం పార్టీకి గట్టి పోటి ఇచ్చామని కొద్ది తేడాతోనైనా తాము గెలుస్తామని గులాభి నేతలు, బిఆర్ఎస్ అభ్యర్థి డా.సుధీర్‌కుమార్ సైతం ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా మొత్తం మీద ఓటింగ్ సరళిని పరిశీలించినట్లయితే కాంగ్రెస్ వైపే మొగ్గుచూపారన్న చర్చ జరుగుతోంది. రెండో స్థానంలో బిజెపా..? బిఆర్ఎస్సా...? అనేది జూన్ 4న తేలనుంది.

# కాంగ్రెస్‌కే అత్యధిక పార్లమెంట్ స్థానాలు..!

**మొదటి పేజీ తరువాయి :**

చేశారు. అనంతరం ధన్వాడ గ్రామంలోని మంత్రి శ్రీధర్‌బాబు స్వగృహంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎంపి స్థానాలు 12నుండి 14వరకు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎండ వేడిమిని లెక్క చేయకుండా ఓటును వినియోగించుకొని కాంగ్రెస్ అభిమతం చాటుకున్నారని అన్నారు. కొన్ని పార్టీలు మతాల పరంగా, కుల పరంగా రెచ్చగొట్టె ప్రయత్నాలు చేసినా కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టే విధంగా తమ ఓటును కాంగ్రెస్ వైపే వేసి ఉనికిని



చాటుకున్నారని అన్నారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఆస్తులు, సంస్థదలు, వ్యవస్థలు, వనరులన్నీ కూడా ప్రజలకే ఉండాలనే ఉద్దేశ్యంతో ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని అన్నారు. పోలింగ్ సరళిని బట్టి చూస్తే అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించబోతున్నట్లు తెలుస్తోందని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహూల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర, మణిపూర్ నుండి మహరాష్ట్ర వరకు చేపట్టిన వరకు చేపట్టిన బస్సు యాత్ర జీవన విధానం, ఆర్థిక పరిస్థితుల పరిరక్షణకై స్పష్టతనిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంగా ఉండటానికి పొంచి ఉన్న అతిపెద్ద ప్రమాదాన్ని ప్రజలకు వివరిస్తూ సంవత్సరాలుగా దేశంలో ఎంతో పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని అన్నారు. సామాజిక పరమైన భావజాలాన్ని పక్కనపెట్టి కొన్ని రాజకీయ పార్టీలు



వారిపై వారే నమ్మకం కోల్పోయి రకరకాల విషయాలను రాజకీయలకు సంబంధం లేని అంశాలను చెబుతూ లబ్ది పొందేందుకు ప్రయత్నం చేయగా కానీ ప్రజలు గమనించి ప్రజాస్వామ్యానికి కావాల్సిన అంశాలనే ఈసుకొని నిలబడి ప్రజల పక్షాన ఉండేది కాంగ్రెస్ పార్టీ అని కేంద్రంలో తప్పకుండా ఇండియా కూటమి అధికారం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. దేశంలోని సంపదను ప్రజలకు సమానంగా పంచుతామని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు ప్రకటించారు. కార్యక్రమాలల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, విజయరమణా రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రేమ్‌సాగర్ రావు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పద్దె ఎత్తున పాల్గొన్నారు.



# వీళ్లు మారరూ..?

**మొదటి పేజీ తరువాయి :**


చూపలేదు. పట్టణంలో ఎక్కువ మంది చదువుకున్న వారు, ఉద్యోగులు ఉన్నా ఓటింగ్ శాతం తగ్గడంపై పలువురు మేధావు అసయించుకుంటున్నారు. గతంలో ఇదే తంతు జరగడంతో ఈ ఎన్నికల్లోనైనా ఓటింగ్ శాతం పెంచాలని అధికారులు స్వీప్ ఆధ్వర్యంలో పట్టణంలో 5కే రన్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ఓటు వేయమని చెప్పడంతోపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించినంతగా పోలింగ్ జరగలేదని ఎన్నికల సిబ్బంది చెపుతున్నారు.

**కూడికలు తీసివేతలు..**

పార్టీ పండ్‌లోని అధిక నిధులు పట్టణంలోని ముఖ్యనాయకులు నొక్కేసారని ప్రచారం జరుగుతోంది. పట్టణ ప్రాంతాలోని వృద్ధులు, మహిళలు, పార్టీలు అందజేసే తాయిలాల కోసం ఆశగా ఎదురుచూసినట్లు తెలుస్తోంది. దీంతో పట్టణ ప్రాంత వాసుల ఓటు వేసేందుకు విముఖత చేపారని గుసగుసలు వినబడుతున్నాయి. దీంతో తగ్గిన ఓటింగ్ శాతంపై అభ్యర్థులు తమకు అనుకూలమా, ప్రతికూలమా అని బేరీజు వేసుకుంటున్నారు. అలాగే స్థానికులతో అభ్యర్థులు చర్చించుకుంటూ కూడికలు తీసివేతలు చేసుకుంటున్నారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పరిశీలన మొదలు పెట్టారు. ఎక్కడెక్కడ ఎంత వ్యయం అయిందో లెక్కల బీజిలో ఉన్నారు.

## పట్ట పగలే ఓ ఇంట్లో దొంగతనానికి చొరబడ్డ వ్యక్తి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని రెడ్డి ఐలయ్య ఇంటిలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి చొరబడి ఇంటి వాళ్లను బెదిరించడంతో దొంగగా అనుకొని అనుమానంగా అరవడంతో చుట్టూ పక్కల వాళ్లు వచ్చి పట్టుకొని తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా, తను మిరుదొడ్డి మండలం అంటూ తడబడుతూ సమాధానాలు చెప్పడంతో పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. నాలుగు రోజుల క్రితం మైలారం మల్లన్న గుడిలో దొంగతనం జరిగి రెండు గంటలు, ఇత్తడి మల్లన్న విగ్రహాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ఇలా గ్రామంలో వరుసగా దొంగతనాలు జరుగుతండటంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## పరామర్శ

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుమ్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షులు కోలపురి మల్లేశం ఇటీవల రెండు రోజుల క్రితం వడదెబ్బ తగిలి మృతిచెందగా వారి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం తొగరుమామిడికుంట కు చెందిన మంగళపల్లి అనసూర్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

## చెరువులోని మట్టిని ఎత్తిపోస్తున్న కూలీలు

**రుద్రంగి, మే 14, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంలోని చెరువు పూడికతీత పనులు ప్రారంభం, గోలెపులొద్ది చెరువులో 10 లక్షల రూపాయల ఉపాధి హామి పథకం నిధులతో పూడిక తీత పనులు ఉపాధి హామి అధికారులు మంగళవారం ప్రారంభించారు. చెరువులో నీరు నిలిచేందుకు వీలు లేకపోవడంతో రైతుల దరఖాస్తు చేసుకోవడంతో ఉపాధి హామి అధికారులు చెరువులో పూడికతీత పనులకు ప్రతిపాదనలు పంపారు. మండల కేంద్రంలోని గోలెపులొద్ది చెరువులో 120 మంది కూలీలతో చెరువు పూడిక తీత తీసి మట్టిని రైతుల పొలాలకు తరలించడం జరుగుతుందని ఉపాధిహామి సిబ్బంది తెలిపారు.

## పిల్లలతో సరదాగా క్రికెట్ ఆడిన నాస్కాబ్ చైర్మన్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మంగళవారం గంభీరావుపేట మండలంలో సరదాగా పిల్లలతో కలిసి క్రికెట్ ఆటలో పాల్గొన్నారు. పిల్లలతో కలిసి కొద్దిసేపు ఆటవిడుపుగా వారితో ముచ్చటిస్తూ బ్యాటింగ్ చేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి చేయూత

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మంగళవారం గ్రామస్థులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన గాజులపల్లి వినోద మూడు సంవత్సరాల క్రితం మరణించగా, తండ్రి ముత్యం గత వారం రోజుల క్రితం మృతిచెందాడు.

# శ్రీరాముడి ఆశీస్సులు అందరిపై ఉంటాయి

### సర్వమతాల సారాంశం ఒక్కటే

### రామాలయ భూమి పూజలో తస్లీమా మహ్మద్



వెంకటాపూర్, మే 14, (ప్రభాతవార్త) : సర్వమతాల సారాంశం ఒక్కటేనని, సర్వోన్నత ఆదర్శాలకు నిలువెత్తు రూపం శ్రీ రామచంద్రుడని సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం ( నారాయణ పూర్ ) గ్రామంలో శ్రీరాముడి దేవాలయానికి వేదమంత్రాలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తస్లీమా మహ్మద్ మాట్లాడుతూ ఏక పత్నీవ్రతుడుగా, సద్గుణాలు కలిగిన ఆదర్శమూర్తి శ్రీరాముడని, ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకటరాణాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ బోల్నేని రామారావు, వైస్ చైర్మన్ తీగల వీరన్న, కమిటీ సభ్యులు అంగజాల రాజయ్య, వెంకటస్వామి, యుగంధర్ కుమార్, వెంకటరమణ, రాజేందర్, రవీందర్, సంతోష్, శివయ్య, తిరుపతి, రఘు, ప్రశాంత్, సంపత్, లింగయ్య, శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### అకాల వర్షాలతో నష్టపోతున్న రైతులు

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్



ములుగు, మే 14, (ప్రభాతవార్త) : ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో తడిసిన వరి ధాన్యంను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సర్వాపూర్ గ్రామంలో కల్లాల వద్ద ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా కురిసిన వర్షాలకు ములుగు జిల్లాలో వరి ధాన్యం తడవడంతో పాటు, పంట నష్ట పోయి రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తడిసి రంగు మారిని వరి ధాన్యంను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఆరుగాలం రైతులు శ్రమించి పండించిన పంటకు సరైన ధర లభించక పెట్టుబడుతు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డా. చల్లగురుగుల భాస్కర్, సర్వాపూర్ మాజీ ఉపసర్పంచ్ రాజ నరసింహులు, గౌడ సంఘం ములుగు మండల అధ్యక్షులు గుండెబోయిన సంతోష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎల్. అశోక్ రవి, దన్నూరి నారాయణ స్వామి, దల్లూరి ఆనందం తదతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు



ఇల్లెందు, (ప్రభాతవార్త): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఓటు వేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్, మండల అధ్యక్షుడు పులిసైదులు, కామేపల్లి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టేకులపల్లి మండల అధ్యక్షుడు దేవానాయక్ గార్ల మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, బయ్యారం మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బలరాం నాయక్ గెలుపుకై కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలను తెలియజేశారు.

ఎండలను సైతం లెక్కచేయకుండా మహబూబాబాద్ ఎన్నికల ఇంఛార్జిగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎన్నం శ్రీకాంత్‌రెడ్డి, మంజుల, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజలు ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారని అన్నారు. ఓటింగ్ సరళితో మహబూబాబాద్ ఎంపీగా పోరిక బలరాం నాయక్ గెలుపు నల్లేరుమీద నడకేనని అన్నారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు దూరప్రాంతాల నుంచి సైతం వచ్చి ఓటు వేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి జాఫర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడి పనిగంటలు పెంచి ఉత్పత్తి పెంచాలి

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త14: యంత్ర పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించి వాటి పనిగంటలను సైతం పెంచి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని పెంచాలిని జేకే ఓసీఅధికారి బొల్లెం వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం గని ప్రాంగణం వద్ద నిర్వహించిన ఉత్పత్తి అవగాహన సదస్సులో అయన పాల్గొని మట్లాడుతూ,సంస్థ యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సంస్థ అందించిన యాంత్రాలను వినియోగించి లక్ష్యాన్నిసాధించాలన్నారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉత్పిత్తిపై ప్రభావం పడకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగసంస్థ పనిచేస్తుందన్నారు.ఈ కార్యమ్రంలో అధికారలు శివప్రసాద్,సుధకార్, చిన్నయ్య,సంజీవ్‌చారి,బాబురావు తదితరులు పాల్గొన్నారు.




ములుగు వార్త

# ప్రభుత్వ వైద్యశాలలో కరెంట్ పోతే కష్టాలెన్నో

### -జనరేటర్ లేక ఉక్కపోత, చీకట్లోనే అవస్థలు

### -విలివిల లాడిన గర్భిణీలు, చిన్నపిల్లల తల్లుల

### -రక్త సేకరణ పరీక్షలకు ఇక్కట్లే -జనరేటర్ ఏర్పాటు చేయాలంటూ ప్రజల వేడుకోలు

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):



పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్టుగా తయారైంది ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల తీరు.. ఐదు మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో కరెంట్ పోతే రోగులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావనే చెప్పొచ్చు..అసలే వేసవి కావడంతో ఇళ్లలో ఉండే ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరైతున్న తరుణంలో వదుల సంఖ్యలో వార్డుల్లో ఉండే రోగుల బాధ వర్ణణాతీతం.. ఇక వైద్యశాలలో ప్రసూతి వార్డులో ఉండే గర్భిణీలు, చంటి బిడ్డలు, తల్లులు ఉక్కపోతకు తట్టుకోలేక పిల్లలకు గాలి ఊపలేక వారు పడుతున్న ఇబ్బందులు చెప్పలేమనేది వాస్తవం. ఇటీవల కురిసిన వర్షం, గాలివాన భీభత్సానికి ప్రభుత్వ వైద్యశాల పరిసరాల్లో భారీ వృక్షాలు నేలకొరిగి విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తుశాఖ అధికారులు మంగళవారం వాటి మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్తును నిలిపివేశారు. ఇంకే ముంది గంటలపాటు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడటంతో వైద్యశాల వార్డుల్లో ఉన్న వారు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరై బెడ్‌లమీద ఉండలేక గాలికోసం వార్డుల్లో వదరాని పాట్లు పడుతున్నారు. వైద్యశాలలో నిత్యం వందకు పైగా ఓపీ ఉంటుండటంతో వైద్యచికిత్స కోసం వచ్చిన వారు సైతం పదరాని పాట్లు పడ్డారు. గదుల్లో చీకటి ఫ్యాన్లు లేక వైద్యులు సైతం అవస్థలు పడ్డారనే చెప్పొచ్చు. ఇక రక్త పరీక్షగది మొత్తం చీకటి మయం కావడంతో సిబ్బంది బయటకు వచ్చి రక్తాన్ని సేకరించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు విద్యుత్తు చికిత్స చేయాలని, ప్రజల అవస్థలు దృష్టిలో పెట్టుకుని జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.



## బదిలీ అధికారికి ఏఐటియుసి సన్మానం

*భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో సర్వే ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శైలేంద్రర్‌కుమార్ పదోన్నతిపై మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న క్రమంలో ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆద్వర్యంలో మంగళవారం వీడ్కోలు పలికి సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బదిలీ అధికారి శైలేంద్రర్ కుమార్‌ను ఏఐటియుసి భూపాలపల్లి ఏరియా బ్రాంచీ సెక్రటరీ మోటపలుకుల రమేష్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ ఎండి ఆసీఫ్‌పాష, ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ పి నారాయణమూర్తి, సర్వేయర్ కే రాజేందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరి యు కుమార్, ఎన్ నాగేంద్రబాబు, ఎస్ తిరుపతి, జే రాజు, ఎస్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలసిన ఐఎన్‌టియుసి నాయకులు



*భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మంత్రులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఐఎన్‌టియుసి నాయకులు మంగళవారం కలసి వినతి పత్రం అందజేశారు. భూపాలపల్లి ఏరియాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ఆద్వర్యంలో కలసిన ఐఎన్‌టియుసి నాయకులు ముందుగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03లోని మూడవ సీంను ప్రవేట్ వ్యక్తులకు అప్పగిచ్చరాదని వినతి పత్రం అందజేశారు. సింగరేణి కార్మికుల ద్వారా ఓసీపీలో బొగ్గు ఉత్పత్తి చేయాలని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కోరారు. కేంద్ర కమిటీ ఉపాద్యక్షులు పసునూటి రాజేందర్, బ్రాంచీ నాయకులు బేతెల్లి మదుకర్‌రెడ్డి, బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, సజ్జనపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంలో ఇరువర్గాల మధ్య గలాట

**- మరణయుధాలతో దాడిచేసుకున్నట్టుగా సమాచారం**

**- ఒకరి చేతికి గాయం- కారుతో ఢీ కొట్టగా ఒకరికి తలకు గాయం**

*వరంగల్ కలెక్టరేట్, మే 14, ప్రభాతవార్త :*

వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధలో సోమ వారం రోజు న కరీంబాదులోని సాకరాశి కుంటలో ప్రేమ వనయవహారంలో ఇరువర్గాల మధ్య గలాట జరిగింది. ఒకే అమ్మాయిని ఇద్దరు ప్రేమించారని సమాచారం. ఆ అమ్మాయి కారణంగానే ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందని ఆ ఘర్షణలో మారనాయుధాలు ఉపయోగించి దాడి చేసుకున్నట్టుగా సమాచారం. మారనాయుధాలతో దాడి చేయగా ఒకరి చెయ్యికి గాయం కాగా అక్కడ నడుండి తప్పించుకునే ప్రయత్నంలో కారు అతివేగంగా డ్రైవింగ్ చేయడంతో ఎదురుగా ఉన్న వ్యక్తి కర్షిత్ రెడ్డిని ఢీకొనగా తలకు గాయం కావడంతో అకనకడున్నటువంటి స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించరూ వెంటనే పోలీసులు రంగంలోకి దిగి గాయాలపాలైన వ్యక్తిని ఎంజిఎం ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. ఇలాల మారనాయుధాలతో దాడి చేసుకున్న కూడా మిల్స్ కాలని పోలీసులు కేసు పెట్టక పోవడం చర్చనీయఅంశంగా మారింది. దీనిపై మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ని వివరణ అడగగా ఆ సంబంధిత పరిధి ఇన్‌స్పెక్టర్ అడగండని చెప్పడంతో ఆ సంబంధిత కేసు పర్యవేక్షించిన ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్‌ని వివరణ అడగగా..ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ నిజమేనని తెలిపారు. కానీ ఈ ఘర్షణకు సంబంధించి రాతపూర్వకంగా ఫిర్యాదు రాని కారణంగా కేసు నమోదు చేయలేదని ఆయన తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

**ఎస్ఐ వెంకటప్పయ్య**

*పినపాక, మే 14, ప్రభాతవార్త*



ప్రజలు ఎల్లప్పుడు తమ మొబైల్‌లో వచ్చే మోసపూరిత లావాదేవీల, వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన సమాచారం విషయంలో అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ల బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటప్పయ్య సూచించారు ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు కూడలిలో మంగళవారం స్థానిక ప్రజలకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సైబర్ నేరాల బారిన పడినపుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని ఎస్ఐ వెంకటప్పయ్య సూచించారు. మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలకు సైబర్ నేరాలపై సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే అనుచిత, అనవసర మెసేజ్ లింక్‌లకు స్పందించకూడదని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. అదేవిధంగా ఫోనుల్లో ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గుగూల్ పే, ఫోనుపే తదితర యాప్‌లకు సంబంధించి కేవైసీలను ఆప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐపిఓ సుచేందర్**

*పినపాక, మే 14, ప్రభాతవార్త*



తపాలా శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐపిఓ సుచేందర్ కోరారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవపల్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఇ.బయ్యారం సబ్ పోస్టు ఆఫీస్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపిఓ సుచేందర్ మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందన్నారు. తపాలా శాఖలోని పొదుపు, ఇన్సురెన్సు పథకాల గురించి స్థానిక ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రెండు గిత్తలు, ఒక ఆవు చోరి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :*

మణుగూరు అన్నారం గ్రామంలో మంగళవారం రెండు గిత్తలు, ఒక ఆవును దొంగలు తీసుకెళ్లారు. ఒక ట్రాలీ ఆటోలో దొంగలు ఒక ఆవును, రెండు గిత్తలను ఎక్కించుకుని వెళ్లినట్లు మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు తెలిపారు.

## శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :*

మణుగూరు పట్టణంలో మంగళవారం సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీభగీరథ మహర్షి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీభగీరథ మహర్షి చిత్రపటానికి సగర సంఘం నాయకులు పూల మాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సగరులందరూ ఐక్యంగా ఉండాలని ప్రభుత్వం నుండి రావాల్సిన హక్కులు సాధించుకునేందుకు పోరాడాలన్నారు. సంఘం బలోపేతానికి సగరులందరూ కృషి చేయాలన్నారు. సంఘం నాయకులు కూరిమిళ్ల శంకరయ్య, కుర్మ స్వామి, దొనికన రాజమౌళి, శంకరయ్య, కళావతి, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ సాగర్

*చిట్యాల, మే 14, ప్రభాతవార్త*



మండలంలోని చైన్‌పాక మాజీ సర్పంచ్ రేణుకుంట్ల స్వరూప భర్త సదానందం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ గొర్రె సాగర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సదానందం పార్థీవ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జడ్పీటీసీ వెంట పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కూర మహిపాల్ రెడ్డి, జూకల్ మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు పల్లె శశిధర్ రెడ్డి, ఐలయ్య తదితరులు ఉన్నారు.

## సాయి ఆనంద సరస్వతిగా..సాయిరెడ్డి

*చిట్యాల, మే 14, ప్రభాతవార్త*



మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి ఇక మీదట సాయి ఆనంద సరస్వతిగా పిలవబడతారని శ్రీశ్రీశ్రీ లలితా గాయత్రి మాత అన్నారు. ఈమేరకు మంగళవారం ఆమె సాయి ఆనంద సరస్వతిగా సాయిరెడ్డికి నామకరణం చేశారు. జూకల్ గ్రామం హనుమాన్ పీఠముగా పిలువబడుతుందని ప్రకటించారు. సాయిరెడ్డి గత 20ఏండ్లుగా నిరంతరం హనుమాన్ మాలను ధరించి, అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించారు. ఈనామకరణంతో సాయిరెడ్డి సాయి ఆనంద సరస్వతిగా పొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*మహదేవపూర్(కాటారం), మే 14, ప్రభాతవార్త*



మహదేవపూర్ గ్రామానికి చెందిన దొడ్డిపట్ల మధుకు సంబంధించిన విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే.. తనకున్న రెండు దుక్కిటెఉద్దలను మేతకోసం పంపించగా ఉదయం 9గంటల నుండి 10గంటల సమయంలో ఎడపల్లి శివారులో ఉన్న ట్రాన్స్‌ఫారంకి తగిలి దుక్కిటెద్దు మరణించి నట్లు రైతు బోరున విలపిస్తు తెలిపాడు. ఎద్దు విలువ సుమారు రూ.1లక్ష 10వేల వరకు ఉంటుందని, పై అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించే విధంగా కృషి చేయాలని వేడుకున్నాడు.

## అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 14 :*

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల నిర్వహణ చేసిన జిల్లా అధికారులకు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో బీఆర్ఎస్‌ను ఆదరించిన ఓటర్లకు, మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు, నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



వరంగల్ మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికలలో వామపక్షాల మద్దతుతో పోటి చేసిన ఇండియా కూటమి అభ్యర్థులు భారీ మెజారీటితో విజయం సాధించబోతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య వాదులకు, మతోన్మాధులకు మధ్యజరిగాయని అన్నారు. విప్లవాలకు వామపక్ష శక్తులకు నిలయమైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో మతోన్మాదులకు చోటులేదని ప్రజలు మరోసారి నిరూపించారని అన్నారు. ప్రజల అభివృద్ధి పట్టించుకోకుండా, యువకులకు, మహిళలకు విద్యార్థులకు, రైతులకు ఏం చేశారో చెప్పకుండా కేవలం మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూసే వారికి ఈ ఎన్నికలు ఒక గుణపాఠం అని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావాల్సిన విభజన హామీలైన కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, బయ్యారం, ఉక్కుపరిశ్రమ, పారిశ్రామిక కారిడార్‌లాంటి హామీలు అమలు చేయకుండా ఉక్కు పరిశ్రమ, పారిశ్రామిక కారిడార్‌లాంటి హామీలు అమలు చేయకుండా బిజెపి మోసం చేసిందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం నియంతృత్వాన్ని ఓడించాలని ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవరనగ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ జనాలకేనా?

**-రాజకీయ నాయకులకు లేదా?**

**-ఠాణా ముందు ధర్నా చేసిన చోద్యం!**

పరకాల- ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి పోలీసులు అన్ని దుకాణాలను రాత్రి పది గంటలలోపు మూసివేయాలని ఆదేశించారు. ఆ సమయానికి షాపులు బంద్ చేయని వారిని తీవ్రంగా మందలించడం గమనార్హం. అలాంటిది ఒకవైపు పోలింగ్ జరుగుతున్న సమయంలో రెండు రాజకీయ పార్టీలు మండలంలో నాగారం గ్రామంలో పరస్పరం దూషణలతో పాటు దాడులకు పాల్పడ్డారు. ఆ సమయంలో వారిపై ఎన్నికల కోడ్ ప్రకారం అదుపులోకి తీసుకోవాల్సింది పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదో వర్గాలను చదరగొట్టి పోలీసులు నమ్మకుండి పోయారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆ గ్రామంలో గొడవలు జరగడం సర్వసాధారణమే. అయినా పోలీసులు ముందస్తుగా ఆ గ్రామంలో తీసుకున్న తగిన చర్యలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఆ గొడవ కాస్త రాజకీయ రంగు పులుముకొని బిఆర్ఎస్ వర్సెన్ కాంగ్రెస్ ఆందోళనకు పూనుకున్నాయి. బిఆర్ఎస్ వర్గీయులు నేరుగా పరకాల చేరుకొని ఏకంగా పోలీస్ స్టేషన్ ముందే దర్నాకు పూనుకున్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని రాత్రి 9గంటల దాక హంగామా సృష్టించారు. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో సభలు, సమావేశాలు, ధర్నాలు నిషేదం, అయినా బిఆర్ఎస్ వర్గీయులు ఎన్నికల కోడ్‌ను ఖాతరు చేయకుండా ఏకంగా ఠానా ముందే ధర్నాకు పూనుకుంటే ఇక్కడ ఎన్నికల కోడ్ ఏమైందని ప్రశ్నిస్తున్నారు. రాత్రి 9గంటల వరకు వారిని బుజ్జగించి సర్ధిచెప్పి పంపించి వేయడం. ఇది ఇక్కడ ఎన్నికల కోడ్ అమలు తీరు!

## తొలిసారి సొంత ఊరిలో ఓటు హక్కు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుంచి ప్రజాస్వామ్య ఎన్నికలలో తొలిసారి తమ సొంత ఊరిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు వేపలగడ్డ గ్రామ పంచాయతీవాసులు. ఏ ఎన్నికలు జరిగిన తమ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మొరంపల్లిబంజర గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వంలో నూతనంగా పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలో వేపలగడ్డ గ్రామపంచాయతీ రూపుదిద్దుకున్న తరువాత పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. తొలిసారి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం తమ సొంత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 227 పోలింగ్ కేంద్రం వద్ద గ్రామస్తులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 859 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామంలో 687 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 79.98 శాతం పోలింగ్ నమోదైంది. కాగా గ్రామస్తులు తమ సొంత గ్రామంలో ఓటు వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ అమానుషం

భద్రాచలంటౌన్, మే14, ప్రభాతవార్త :



నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేయగా ... విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి అన్నారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఎన్నికల శిక్షణలో విధుల నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో ప్రవేశానికి విద్యార్ధుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



2024-25 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో 8(భద్రాద్రికొత్తగూడెం -07, ఖమ్మం-01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో నడపబడుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంనకు సీబీఎస్ఈ సిలబస్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ప్రవేశం పొందుటకు, 2023-24వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుండి ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తులను కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పైన చూపిన ఈఎంఆర్ఎస్ విద్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక పదవ తరగతిలో సీజీపీఏ/సీబీఎస్ఈ మెరిట్ మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్‌లో తమకు అడ్మిషన్ ఇవ్వబడునని, అట్టి కౌన్సిలింగ్ ఈనెల 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి ఈఎంఆర్ఎస్ చర్ల/భద్రాచలం నందు నిర్వహించబడునని ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే దరఖాస్తు ఫారాలు సంబంధిత విద్యాలయాలలో లభించునని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు, నోడల్ ప్రిన్సిపాల్ పూణెం వీరస్వామి తెలిపారు.




## కనులపండువగా కళ్యాణోత్సవం

**ముగిసిన 'శ్వేతార్క' వసంతోత్సవాలు**

కాజీపేట, ప్రభాతవార్త :



కాజీపేట శ్వేతార్కాలయంలో కళ్యాణోత్సవంను కనులపండువగా నిర్వహించారు. వసంతోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు లక్ష గరికపూజ, ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఐనవోలు వెంకటేశ్వర్లశర్మ పర్యవేక్షణలో ఆలయ వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ వసంతోత్సవాలు మంగళవారంతో ముగిసాయి. అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య సాయంత్రం నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవాలను తిలకించిన వందలాది మంది భక్తులు తన్మయత్వానికి గురైనారు. కళ్యాణోత్సవం ఆద్యంతం భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. అంతకు ముందు ఆలయాన్ని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.. శ్వేతార్కాలయంను గొప్ప ఆధ్మాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన బ్రహ్మశ్రీ ఐనవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి ఆశయాలను సాధించాలన్నారు. ఈ ఒక్క ఆలయాన్ని సందర్శిస్తే..అనేక దేవతలను పూజించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రమ రవీందర్‌యాదవ్, ఆలయ మేనేజర్ రవి, అసిస్టెంట్ మేనేజర్ సుదీర్, పుల్యాల అరుణ్‌రెడ్డి, పీఆర్ఓ మణి, శ్రీనివాస్, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాల మీద అంచనాలేసుకుంటున్న నాయకులు

**-గెలుపోటములతో వారి భవిష్యత్!**

పరకాల- ప్రభాతవార్త

గ్రామాలు, పట్టణంలోని నాయకులు ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు, ఓటమిలపై అంచనాలు వేసుకుంటున్నారు. రాభోయే సర్పంచ్, వార్డు మెంబర్ పదవులపై ఆశలు పెట్టుకుంటున్న నాయకులు లోక్‌సభ ఎన్నికలలో టార్గెట్ అదిగమించాలనే ద్యేయంతో ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే ఎంపిటిసి, జడ్పిటిసి పదువులను ఆశించేవారు. కూడా తమ వరీనగయులతో కలిసి ఏరియాల వారిగా తమకు కేటాయించిన పరిధిలో ప్రచారం నిర్వహించారు. అలాగే పట్టణంలో కౌన్సిలర్, చైరనమన్ పదువుల ఆశావాహులు బూతు వారిగా తమకు చెందిన వార్డుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రతి రోజు ప్రచారం చేశారు. వారికి తోడుగా నామినేటెడ్ పదవుల బరిలో ఉన్న వారు కూడా ఆ బృందాలతో కలిసి ఇంటింటికి ఓటును అభ్యర్థించడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాన పార్టీలు దిగువ శ్రేణి నాయకులకు పని చేసే వారికి పదువులు అని ప్రకటించడంతో స్థానికంఆ నాయకులు పోటిపడి మరి ముందుండి తమ పార్టీ అభ్యర్థి విజయం కోసం శ్రమించడం గమనార్హం. కాగా ఎవరి అదృష్టం ఎలా ఉందో జూన్ 4న గాని తేటతెల్లమవదు. వేచి చూద్దాం.

## శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రోడ్‌షో ప్రజల్లో మార్పు తెచ్చింది

### విలేకరుల సమావేశంలో నామ

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ప్రజలంతా తనపక్ష అనే నిలిచారని తన గెలుపు ఖాయం అయిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌రోడ్‌షో తర్వాత ప్రజల్లో మార్పు వచ్చిందని అన్నారు. కేసీఆర్ ప్రసంగాలు విన్న ప్రజలు 100 రోజుల కాంగ్రెస్ పాలనతో బీఆర్ఎస్ సంక్షేమ పాలనను పోల్చి చూసుకున్నారని ప్రధానంగా రైతులు కేసీఆర్ పరిపాలన బాగుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్‌కు అండగా నిలిచారని ఆయన అన్నారు. తాతా మధు వద్దిరాజు రవిచంద్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఖమ్మంజిల్లా ప్రజలు విద్యులని రాజకీయ



చైతన్యం కలిగిన వారిని ఖచ్చితంగా టీఆర్ఎస్‌కు అండగా నిలిచారని ఈ ఎన్నికల్లో నామ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నామ మాట్లాడుతూ మంచి మెజార్టీతో తాను గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని అన్నారు. ఏ గ్రామం వెళ్లిన కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి మద్దతుగా నిలిచారని చెప్పారు. ఓటు సైలెంట్‌గా వేశారని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల కాలంలో తాగు, సాగునీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్‌కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తనకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల గ్రామ, బూత్‌స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. నామ విజయానికి కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు సిబ్బందికి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హరీష్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఉప్పల వెంకటరమణ, కూరాకుల నాగభూషణం, బిచ్చాల తిరుమలరావు, పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణుగోపాల్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 74.02 శాతం పోలింగ్ నమోదు

### పోలింగ్ ప్రశాంతం, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: సోమవారం నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో 74.02 శాతం పోలింగ్ నమోదాయినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిందని, కిన్ని చోట్ల ఓటింగ్ సమయానికి ముందే వచ్చి క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందజేసి పోలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు



ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రజలు, ఓటర్లు, అధికారులు మీడియా ప్రతినిధులు అందరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన పోలైన ఈవీఎంలు





నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలన్నింటిని అనుశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవీఎంలు అన్ని దుప్పలపల్లి గోదాంకు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీవోలు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పీ శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ విజయ్, చంద్ర వదన తహశీల్దారులు తదితరుల తో పాటు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి శంకర్ నాయక్, బీఆర్ఎస్ నుండి పంకజ్ యాదవ్, బీజేపి నుండి నూకల నరసింహారెడ్డి, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గోలి సైదులు, చొలేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య స్వతంత్ర అభ్యర్థుల తరపున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహా ఉన్నారు.





## నేరాలు-దారుణాలు

### తొలిదశ ఉద్యమకారుడు కొలిశెట్టి రాందాస్ మృతి





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు తెలంగాణ ప్రజా సమితి పార్టీని స్థాపించి ఎన్నో పోరాటాలు చేపట్టిన ఇల్లెందు వాసి కొలిశెట్టి రాందాస్ మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొలిశెట్టి రాందాస్ మరణ వార్తతో ఇల్లెందుకు చెందిన ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ, చందా చంద్రశేఖర్, ఆదెపు రాంచందర్‌రెడ్డి, రాజిరెడ్డి తీవ్రదిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమం సందర్భంగా సబ్బండ వర్గాలను కలుపుకుని స్వరాష్ట్ర ఏర్పాటుకు కదం తొక్కారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డైన ఇల్లెందు పురిటిగడ్డకావడం రాందాస్ నాంది పలకడం ఇల్లెందుకే గర్వకారణమని అన్నారు. రాందాస్ ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేరంగు పోశం, సాగర్, రమేష్, షేక్ అబ్దుల్ నబి, రాచపల్లి శ్రీనివాస్, పివి కృష్ణారావు, గిన్నారపు రాజేష్, రాజశేఖర్, నిఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త:





ఇసుక ట్రాక్టర్ అన్‌లోడ్ చేసి వస్తున్న క్రమంలో అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని గడ్డిగుట్టకు చెందిన అవివాహితుడైన ధరావత్ మోతీలాల్ (24) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తెలగరామవరం ప్రాంతానికి చెందిన పూర్ణచందర్ అనే ట్రాక్టర్ యజమాని వద్ద మోతీలాల్ డ్రైవర్‌గా చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇసుక అన్‌లోడ్ చేసి ఖాళీ ట్రాక్టర్‌తో కారుకొండ వైపు వేగంగా వస్తున్న క్రమంలో శ్రీనిధి ఫంక్షన్ హాల్ సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ మోతీలాల్‌కు బలమైన గాయాలయ్యాయి. వెంటనే కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మోతీలాల్ మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణ సంతృప్తికరం

### : కలెక్టర్ వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల నిర్వహణ సంతృప్తినిచ్చిందని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, ప్రజలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అభినందనలు తెలిపారు. మార్చి 16 నుండి మే 13 వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎండలను సైతం లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకున్నారని, గత లోక్‌సభ ఎన్నికల కంటే ప్రస్తుతము అధికంగా పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 10,00,012 ఓటర్ల గాను 7,46,743 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.

# ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

మంగళవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హాస్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ.. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వంది మంది పిల్లలకు స్వర్ణప్రాసన మందును ఉచితంగా అందజేశారు. ప్రతి పున్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా



తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర, లక్ష్మి ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఒరుగంటి నిఖిల్ బెల్దే, భరత్, కందిబండ నిఖిల్, నాగరాజు, కట్ట భరత్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మరకత మహాలక్ష్మి దేవి ఆలయంలో వార్షికోత్సవం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న మరకత మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు కనుల పండువగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చివరి రోజు మంగళవారం అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, చూర్ణోత్సవం, వసంతోత్సవం, అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు ప్రధాన వశిష్టలు పారశరాం రామకృష్ణ చార్యులు పర్యవేక్షణలో భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలే బోయిన వెంకయ్య, యాద



ఉపేందర్ రావు, గుండపునేని ప్రభాకర్, బుడిగం నాని, కొండల్ రావు, వీరస్వామి, తేరళ వీరస్వామి, యాద మోహన్ రావు, గుండెబోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 21వ వార్షికోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 21వ వార్షికోత్సవ కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులతో పోటేత్తిన దేవాలయంలో పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలు నుండి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మన సంప్రదాయాలకు, అచారాలకు కట్టుబడి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలనీ అభగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో చిట్టిపోలు వెంకన్న, అలుగుల బ్రహ్మానందరెడ్డి, పంగ వెంకటేశ్వర్లు, పాతనబోయిన సురేష్, పిల్లి శ్రీను కృష్ణమాచారి, మేకల పరమేష్, లింగయ్య, పంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంధుడికి అర్ధిక సహాయం

*హాలియా, ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో కట్ల సాయి అనే అనాధ వ్యక్తికి కంటి చూపు, కాళ్ల పక్షపాతం రావడంతో అది తెలుసుకున్న దాతృత పౌండేషన్ సభ్యులు 5000 రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ మునుముందు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పౌండేషన్ నల్లగొండ ప్రెసిడెంట్ కాంసాని వెంకట్‌రెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, పాతనబోయిన సురేష్, అలుగుల కృష్ణరెడ్డి, మారుపాక మల్లీఖార్జున్‌గౌడ్, అయితగోని సతీష్, అనుముల ప్రశాంత్, సుబ్బు, సైదులు, అనిల్, రాకేష్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ అమానుషం

*నడిగూడెం, మే14, ప్రభాతవార్త :*

నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేయగా ... విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.భిక్షం అన్నారు. లాఠీచార్జీని ఖండించారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఎన్నికల శిక్షణలో విధుల నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పిడుగుపాటుకు గేదె మృతి

*అనంతగిరి ప్రభాతవార్త:*



మండలంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన రైతు మాదాసు నాగుల్ పాడి గేదె వ్యవసాయ భూములు గడ్డి మేస్తుండగా పిడుగు పడి మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. రైతు నాగుల్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకార్చనలు

*నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త*



మండలంలోని మాంద్ర గ్రామ శివారులో స్వర్ణగిరి యందు వెలసిన శ్రీ పట్టాబిరామచంద్రస్వామి దేవస్థానం లో కొలువైఉన్న క్షేత్రపాలక శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించారు.రాముని ఎదురుగా నిలిచిన ఆంజనేయస్వామి విగ్రహానికి పంచామృతాభిషేకములు, సింధూర అభిషేకములు నిర్వహించిన అనంతరం ఆంజనేయ స్వామి కి శతనామావళి పూజ, ఆకు పూజలను అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠాచార్యులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో దేవాలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, భక్తులు చొల్లేటి రామకృష్ణచార్యులు మమత, గుంటోజు రవిచారి, అచ్యుతచారి, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యం తదితర భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ మంచి ఫలితాలను సాధిస్తుంది

**– మాజి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త** సోమవారం జరిగిని పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా, తప్పుడు కేసులు పెట్టినా భయపడకుండా ప్రతిపక్ష పార్టీ దుర్మార్గపు చర్యలను తిప్పి కొట్టే విధంగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడకుండా పార్టీ కోసం కష్టపడి ఎంపి అభ్యర్ధి క్యామా మల్లేష్ గెలుపుకు ప్రతి ఒక్క ఓటరును ప్రోత్సహించిన నాయకులు కార్యకర్తల కష్టం ఫలితం జూన్ 4 విడుదలౌతుందని మంచి ఫలితాలు వస్మాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ గెలుపుకు కృషి చేసిన ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలకు, ప్రజా ప్రతినిధులుకు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షులుగా పెందోట నగేష్



**కట్టంగూర్, మే 14,ప్రభాతవార్త** బిసి సంక్షేమ సంఘం మండలశాఖ నూతన అధ్యక్షులుగా పెందోట నగేష్‌ను నియమిస్తూ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని అంద జేశారు. ఈమేరకు మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ మాట్లాడుతూ బిసిలంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. బిసి సంఘం బలోపేతానికి నగేష్ కృషి చేస్తాడని ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెందోట నగేష్ మాట్లాడుతూ బిసిలను సంఘటిత పర్చి మండలంలో బిసి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తానని వెల్లడించారు.ఈసందర్భంగా తన నియామకానికి కృషిచేసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్‌కు, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు పోగుల చిన్ననర్సింహాగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘం నియోజకవర్గ కార్యదర్శి భూపతి గణేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్ధివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన ఎక్సైజ్ సీఐ శీలం మల్లయ్య మేనత్త శీలం సైదమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో మంగళవారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అమె పార్ధివ దేహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కుంటిగొర్ల పాపయ్య, వహాబ్, కట్టెబోయిన రామలింగయ్య, కేశబోయిన శంకర్, మన్యం కృష్ణమూర్తి, ఎర్రబోయిన వెంకటేశ్వర్లు, శీలం లింగయ్య, నడ్డి రవి, కుంటిగొర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కుటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది

**-ఇందిరమ్మ రాజ్యంతోనే పేద ప్రజలకు న్యాయం**
**-బిఆర్ఎస్, బిజెపిలు తెలంగాణ ప్రజలను మోసం చేశారు**
**-రేవంత్‌రెడ్డి సంక్షేమాలకు మరో రాజశేఖర్‌రెడ్డి**
**-సిఎం రేవంత్‌రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు**
**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,మే14,ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో ఇండియాకుటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తద్వారా పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో మంగళవారం జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌లతో కలసి ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి కృషిచేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రచారంలో 45డిగ్రీల మండుటెండలను సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేసిన ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మహబూబాబాద్‌పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలువబో తున్నారన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలను ప్రజలను మోసం చేశాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడని సంక్షేమ పథకాల అమలులో మరో వై.యస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో ఇండియా కుటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారన్నారు. తెలంగాణరాష్ట్రంలో సిపియం, సిపిఐల మద్దతుతో 12 నుండి 13సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబం పచ్చగా ఎక్కడ కనబడితే అక్కడ వాలిపోతుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారని అందుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పుడు బిడ్డకు కూడా పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో బలరాంనాయక్ ఓటమి పాలైనా కాంగ్రెస్‌పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని తన నిబద్ధతను పార్టీ గుర్తించి ఈ ఎన్నికల్లో సీటు కేటాయించడం జరిగిందన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వంలో బలరాంనాయక్‌ను కేంద్రమంత్రి పదవి వరించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి వందరోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారెంటిల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటిలను అమలు చేశామని వచ్చే ఆగస్టు 15నాటికి రైతు రుణమాఫి కూడా అమలవుతుందని స్పష్టంచేశారు. రైతుసంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళితబంధు, బిసిబంధు, చెరువులో చేపపిల్లలను వదులడంలో అన్నింటిలో కమిషన్‌లకు కక్కుర్తిపడి వేలకోట్లు దండుకున్నారని ఆరోపించారు. గత పదేండ్లలో పేదవాడు ఇంకా పేదరికంలోనే కొనసాగు తున్నాడని దనికుడు మాత్రం కోట్లకు పడగ లెత్తుతున్నాడని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఇండియా కుటమికి 300సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎం.డి హరుణ్, లక్ష్మినారాయణ, సీతారాంరెడ్డి, వెంకన్న, సత్యమనోరమ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు

**-ప్రతి గింజను కొనుగోలు చేస్తాం...**
**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**-కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

*గణపురం, మే 14, ప్రభాతవార్త*



రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలో రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షంతో తడిసిన వడ్లను మంగళవారం రైతులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అకాల వర్షానికి వడ్లు తడిచాయని రైతులు అధైర్యపడదద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. తడిచిన వడ్ల సమస్యలపై జిల్లా కలెక్టర్, మంత్రులతో మాట్లాడామని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈదురు గాలులకు చాలా గ్రామాలలో వరి పంట నేలకొరిగిందని అధికారుల ఆదేశాల మేరకు సర్వేలు నిర్వహించి నష్టపరిహారం అందించేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, పిఎసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు చోటెమియా, గుర్రం తిరుపతి,, వడ్లకొండ నారాయణ, ఎల్లస్వామి, మోటపోతుల చందర్ గౌడ్, ఒల్లాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ కార్యక్రమంపై అవగాహన కలిగించాలి

**పిహెచ్‌సిలను సందర్శించిన డిప్యూటి డిఎంహెచ్ఓ**

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని, మహిళలు తమ ఆరోగ్య పరీక్షల కొరకు ఆసుపత్రులకు వచ్చే విధంగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ అంబరీష కోరారు. మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రులలో నిర్వ హిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేసి అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమాల అమలు తీరుపై వైద్యాధికారులు యమున, రాంబాబు, దేవేందర్, పుష్ప లతలతో పాటు సిబ్బందితో సమీక్షించారు. సాధరణ ప్రసవాలను ప్రోత్స హించే దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు. అదేవిధంగా గాజుల గట్టులోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని డాక్టర్ అంబరీష సంద ర్శించారు. అక్కడ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు. జిల్లా ఉపవైద్యా ధికారి వెంట సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, సిహెచ్‌ఓ కృష్ణార్జున్ తదితరులు ఉన్నారు.

# ఈనెల 18న సదరం క్యాంపు నిర్వహణ

*భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 18న సదరం క్యాంపు నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మీ సేవ కేంద్రాల్లో ఈనెల 15 తారీఖు ఉదయం 11 గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. శారీరక విభాగంలో 25 మంది రెనివల్, 25 మందికి న్యూ, వినికిడి విభాగంలో 25 మంది న్యూ, 10 మంది రెనివల్, మానసిక విభాగంలో 15 మంది న్యూ, 10 మంది రెనివల్, కంటిచూపు విభాగంలో 20 మంది న్యూ, 5 మంది రెనివల్ చేసుకునేందుకు అవకాశం కల్పించటం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాలతో పాటు మున్సిపాలిటి పరిధికి చెందిన వారు ఈనెల 18న జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌కు హాజరు కావాలని సూచించారు.

# స్ట్రాంగ్‌రూంలను పరిశీలించిన సిపి

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

నిన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాట్లు చేసిన మూడు అంచల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన భద్రత చర్యలపై క్షేత్రస్థాయిలో వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులతో సమీక్ష జరిపారు.

# అకాల వర్షం అపార నష్టం

*మొదటి పేజి తరువాయి :*

వరి పొలాలు వందల ఎకరాల్లో ధాన్యం రాలి నీటి మయమైనాయి. మరోపక్క మొక్కజొన్నలు రైతులు ఆయా చోట్ల ఎండటం కోసం ఆరబోయడంతో అకాల వర్షంతో మొక్కజొన్న సైతం తడిచి ముద్దకావడం పలువురు రైతులను కంటతడి పెట్టించింది.

**త్రుటిలో తప్పిన పెనుప్రమాదం....**

మండల కేంద్రంలోని మంగళవారం సాయంత్రం గాలిదుమారం వీచడంతో ఎస్సీ కాలనీలోని కొన్ని రేకులషెడ్డులు కూలి నేలమట్టమయ్యాయి. స్థానిక యూనియన్ బ్యాంక్ ముందు ఉన్న రేకుల షెడ్డు గాడుపు దుమారం బీభత్సంతో కూలడంతో బ్యాంకు ఖాతాదారులు త్రుటిలో ఈ ప్రమాదం నుండి తప్పించు కున్నారు. ఈ సంఘటనను గమణించిన స్థానికులు ఏ ప్రమాదం జరుగక పోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రకృతి వైపరిత్యాలతో పంటచేలు దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న రైతన్నల తడిచిన వరి ధాన్యం మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరారు. మేడపల్లి గ్రామంలో ఓ రేకుల



ఇంటిపై భారీ వృక్షం కూలడంతో ఎవరికి ప్రమాదం జరుగక పోవడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. మేడపల్లి రాంపూర్ జంట గ్రామంలో అకాల వర్షం కురియడంతో గ్రామంలోని వీధులు జలమయమయ్యాయి. ఈ సంఘటనతో గృహాలు నేలమట్టం పైకప్పులు కూలడం లాంటి సంఘటనలతో ఇబ్బంది పడుతున్న బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధితులు కోరారు.







# ఈవీఎం యంత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం

**- ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి- స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్**
**- ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు రెండంచేలా భద్రత**
**- వరంగల్ పార్లమెంట్ పరిధిలో 68.86 శాతం పోలింగ్ నమోదు**
**- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 14, ప్రభాతవార్త :*

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లోక్‌సభ స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన 7 అసెంబ్లీ సెగ్మెంట్లయిన పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం మెషిన్లను ఏనుమాముల మార్కెట్‌లోని మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ వేసి భద్రపరచడం జరిగిందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. వరంగల్ లోక్‌సభ స్థానానికి మే 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం యంత్రాలను



ఎనుమాముల మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జార్వర్ బండారు స్వాగత్ రణ్వీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంబంధిత ఏఆర్ఓలతో కలసి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందని, ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సీఆర్‌పిఎఫ్ పోలీస్ సిబ్బందితో రౌండ్ ది క్లాక్ నిరంతర రెండంచల భద్రత పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...ఏనుముల వ్యవసాయ మార్కెట్ యార్డులో 15- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని స్ట్రాంగ్ రూంలకు సంబంధించి పోలైన ఈవీఎంలను ఎన్నికల సాదారణ పరిశీలకులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగిందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూంనకు కూడా సీల్ వేయడం జరిగిందని, ఎన్నికలకు



సంబంధించిన పేపర్ మెటీరియల్‌కు చెందిన స్క్రూటినీ రిపోర్ట్‌లు, స్టాట్యూటరీ రిపోర్ట్‌లు ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సీల్ వేశామని అన్నారు. మంగళవారం ఎలక్షన్ పేపర్ స్ట్రాంగ్ రూంను ఓపెన్ చేసి అబ్జార్వర్ అభ్యర్థుల తరపున వచ్చిన ప్రజా ప్రతినిధల సమక్షంలో స్క్రూటినీ చేయడం జరిగిందని, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్‌లలో అతి ఎక్కువ అతి తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంలు, రీప్లేస్మెంట్ జరిగిన బూత్‌లు వంటి వాటిని స్క్రూటిని చేసి పరిశీలించడం జరిగిందని, అన్ని అంశాలు కూడా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాఫీగా విజయవంతంగా జరిగాయని నిర్థారణకు రావడం జరిగిందని, అన్ని గణాంకాలు సరిపోవడంతో ఎక్కడ కూడా రీ-పోలింగ్‌కు అవకాశం లేదన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎలాంటి రీ-పోలింగ్‌కు అవకాశం లేకుండా ఎన్నికలు పూర్తి చేయడం జరిగిదని, పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 68.86 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నమోదైన శాతం కూడా వెల్లడిస్తామని చెప్పారు. ప్రతి స్ట్రాంగ్ రూంకు ఒక గార్డ్ ఉంటారని, వారిచే లాగ్ బుక్ నిర్వహించబడుతుందని, స్ట్రాంగ్ రూం ఆవరణలో ఎవరికి అనుమతి ఉండదని, అభ్యర్థులు వారి తరపున వచ్చే ఏజెంట్‌లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి అక్కడ వరంగల్ పార్లమెంట్‌కు చెందిన 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూంల సిసి పుటేజీలను పెద్ద తెరలు (స్క్రీన్‌లు) ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరుగుతున్నదని తెలిపారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గం॥లు అట్టి పుటేజీలను చూడవచ్చునని (పరిశీలించవచ్చునని), పోలీసులు సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారికి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించవచ్చుని, ఇట్టి విషయంలో ఎలాంటి సందేహాలు భయాందోళనలు అవసరం లేదని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఏఆర్ఓలు అశ్విని తానాజీ వాకడే, డిఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, తహశీల్దార్‌లు, ఉప తహశీల్దార్‌లు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హకు కల రథసారథి డాక్టర్ బుర్రా రాములు ఆశయాలను కొనసాగిద్దాం

**- బుర్ర రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు**
**- హక్కులు సంఘాల నాయకులు కార్యకర్తలు**

*వరంగల్ కలెక్టరేట్, మే 14, ప్రభాతవార్త :*

దేశంలో పెరుగుతున్న మతోన్మాద దాడుల పట్ల హకునకల సంఘాల నాయకులుగా, కార్యకర్తలుగా ప్రశ్నించడమే కాక ప్రజలకు ఉండే హక్కులను కాపాడుకొనుటకు మనమంతా పనిచేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మైసా శ్రీనివాస్, కడారి భోగేశ్వర్ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్, జర్నలిస్టు ఎస్.రవి, న్యూ డెమెక్రసీ నాయకులు రాచర్ల బాలరాజులు అన్నారు. మానవ హక్కుల వేదిక రథసారధి డాక్టర్ బుర్ర రాములు 13వ యాది సభ హెచ్ఆర్ఎఫ్ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో బుర్ర రాములు చిత్రపటానికి ఆయన సతీమణి బుర్ర స్వరూపతోపాటు హక్కుల సంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఆయనను యాది చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ యాది సభకు హాజరైన నాయకులు




మాట్లాడుతూ... బీజెపి, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య మతపర వైశ్యామ్యాలు రెచ్చగొట్టి హిందూ ధర్మ సంస్కృతి పేరుతో మనువాదాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నదని అన్నారు. మైనార్టీ మతస్తుల జాతుల దళిత ఆదివాసి ప్రజలపై దాడులకు ప్రేరేపించి చంపిస్తున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హకునకల వేదిక నాయకులు పాలకుర్తి సత్యనారాయణ, యాదగిరి, దిలీప్, పి.శ్రీనివాస్, సాదు రాజేష్‌లతోపాటు మహిళా సంఘం జిల్లా నాయకురాలు రత్నమాల ఐఫ్‌టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ నలిగంటి విజయపాల్, బి.ఐలయ్య ప్రజా కళాకారులు బికే, చంద్రమౌళి మైదం సంజీవ మరియు రాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఇతర ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లంపల్లి హనుమాన్ దేవాలయంలో చందనోత్సవం

**పూజలు నిర్వహించిన హనుమాన్ భక్తులు**
**ముఖ్య అతిథిగా హాజరైన బాదం ప్రవీణ్**

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు, కాంగ్రేస్ సీనియర్ నాయకులు ఎడ్ల అనిల్ రెడ్డి, మూల గణేశ్ రెడ్డి మంగళవారం చందనోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై హనుమాన్ భక్తులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ భక్తులు ఆంజనేయ స్వామికి చందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాగా హనుమాన్ నామస్మరణంతో గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, కాంగ్రేస్ నాయకులు గొర్రె కుమార్, శ్యామ్ రావు, టిఆర్ఎస్ నాయకులు ద్రోణా చారి, మొర్రి రాజు యాదవ్ తది తరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## శేష వాహనంపై ఊరేగిన భద్రాకాళీ అమ్మవారు

**- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య**
**- ఉభయ దాతలుగా నాయి బ్రాహ్మణ సంఘం**

*వరంగల్ కలెక్టరేట్, మే 14, ప్రభాతవార్త :*



ఓరుగల్లు నగరానికి ఇలవేల్పు దైవమైనటువంటి కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ మహోత్సవాలు మంగళ వారానికి ఐదవ రోజుకు చేరు కున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యాహీనకం నిర్వహించిన తదుపిర చతు స్థానార్చన జరిపి అమ్మవారికి పల్లకి సేవ సాయంకాలం శేష వాహన సేవలపై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. ఈ ఐదవ రజు బ్రహ్మోత్సవాల్లో హను మకొండ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగవెల్లి సురేష్ కుమార్ నేతృత్వంలో నాయి బ్రాహ్మణ సంఘం వారు ఉత్సవ యాజ మాన్యాన్ని స్వీకరించి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్స వములలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం

*కాటారం, మే 14, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రాష్ట్ర ఐటీ. పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామమైన ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి వారిని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా పాల్గొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు వెల్లడించారు. దర్శానంతరం మంత్రి శ్రీధర్‌బాబు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలను స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మా నించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, సినీ నిర్మాత బండ్ల గణేష్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డీహెచ్‌టీటీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :*
హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టీటీ) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని జనగామ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు పి.చౌడేశ్వరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని వేంకటగిరిలో శ్రీప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ నందు 53సీట్లు, తమిళనాడులోని సేలం నందు 12సీట్లకు, కర్ణాటకలోని గడగ్ నందు నాలుగు సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టీటీ) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా మూడు సంవత్సరాల డీహెచ్‌టీటీ కోర్సునందు లేటరల్ ప్రవేశం కోసం ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్‌టైల్), ఐటీఐ రెండు సంవత్సరాలు కోర్సునందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డీహెచ్‌టీటీ రెండవ సంవత్సరంలోకి ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయన్నారు. ఇతర వివరాలకు దరఖాస్తు పొందేందుకుగాను 9399936872 సెల్‌నెంబర్ లేదా వెబ్‌సైట్‌లో చూడగలరని తెలిపారు.





# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

*రఘునాథపల్లి, మే 14 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడెం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బద్దుల ఎల్లయ్య మరణించాడు. మంగళవారం కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కంచనపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కావటి భాస్కర్‌యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్‌పార్ట అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల సీనియర్ నాయకులు ఏదునూరి గట్టేషం, కర్నె అశోక్, ఏదునూరి సమ్మయ్య, గ్రామ అధ్యక్షులు కావటి రవి, శాగశ్రీను, కావటి కమలాకర్, పెండ్లిరవి, శాగరవి, పెంతల యాదగిరి, కుర్ర రాజేష్, యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ మహిళా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డా.మధుశ్రీ

*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*



సుబేదరిలోని కేయూ మహిళా పీజీ కళాశాల నూతన ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ జి.మధుశ్రీ ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మధుశ్రీ విశ్వవిద్యాలయంలో 2007వ సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలుగా ప్రవేశించారు.డాక్టర్ మధుశ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ ఇన్‌చార్జిగా కూడా ఉన్నారు. 24పరిశోధన పత్రాలు వివిధ జాతీయ అంతర్జాతీయ సదస్సులలో సబ్మిట్ చేశారు. నాలుగు పుస్తకాలకు రచయితగా ఉన్నారు. ఒక జాతీయ సదస్సుకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జి.మధుశ్రీని అభినందించారు.

# వసతి గృహాల నూతన సంచాలకులుగా ఆచార్య గాదె సమ్మయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*
కేయూ వసతి గృహాల నూతన సంచాలకులుగా ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య గాదె సమ్మయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య సమ్మయ్య ఫార్మసీ విభాగ డీన్‌గా ఉన్నారు. ప్రస్తుత సంచాలకులు ఆచార్య పి.శ్రీనివాసరావు రాజీనామా చేయడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఆచార్య సమ్మయ్యను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ధిక్కార స్వరం ప్రొ.బుర్రరాములు బాటలో విద్యార్థులు నడవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*





ఎక్కడ అణిచివేత ఉంటుందో ఎక్కడ ప్రజల హక్కులు హరించబడతాయో అక్కడ బుర్ర రాములు ఎదురు నిలబడి మూగబోయిన గొంతుకల గుంతుకై వారికి అండగా నిలబడేవారని వరంగల్ జిలాన బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ అన్నారు. మంగళవారం బుర్ర రాములు 13వ వర్ధంతి సందర్భంగా కేయూ మొదటి గేట్ వద్ద పీడీఎస్‌యు యూనివర్శిటీ కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల ధిక్కార స్వరం బుర్ర రాములు అని, రెండు తెలుగు రాష్ట్రాల హక్కులకై పోరాడిన ఉక్కుమనిషి వారు అని, వారు అందించిన స్ఫూర్తిని అందిపుచ్చుకుని సమాజంలో జరుగుతున్న అసమానతలపై వివక్షతపై ప్రశ్నిస్తూ పోరాటం చేయాలని వారన్నారు. అలాగే ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతు విద్యారంగంలో ఉన్న సమస్యలపై పోరాడుతూ శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడాలని సమసమాజ స్థాపనకై పోరాడాలని, అలాగే బుర్ర రాములు కలలు కన్నా ఆశయ సాధనకోసం పీడీఎస్‌యు విద్యార్థులుగా పోరాడుతామన్నారు. అనంతరం వారి చిత్రపటానికి రాములు కుమార్తె సృజన, పీడీఎస్‌యు రాష్ట్ర మాజీ కార్యదర్శి విజయ్‌ఖాన్నా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర నాయకులుసూత్రపు అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు రంజిత్, పీడీఎస్‌యు యూనివర్శిటీ మాజీ కార్యదర్శి శ్రావణ్, యూనివర్శిటీ అధ్యక్ష, కార్యదర్శులు గణేష్, మహేష్, అర్జున్, వంశీ, రవి, సురేష్, డింపు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కి సన్మానం



*ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :*
కేయూలోని చరిత్ర, టూరిజం డిపార్ట్మెంట్ అధిపతిగా నియామకమైన డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కు మంగళవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, ఉపాధ్యక్షులు డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ మధుశ్రీ, రాజన్‌బాబు, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ కుమార్, డాక్టర్ బి.శ్రీధర్, డాక్టర్ సంకినేని వెంకన్న, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి గూనూరి రమణ సస్పెండ్

*చర్ల, ప్రభాతవార్త :*
భారతీయ జనతా పార్టీ చర్ల మండల కమిటీ నుంచి గూనూరి రమణను సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ నుంచి వచ్చే తదుపరి ఆదేశాల మేరకు ఈ సస్పెండ్ అమలులో ఉంటుందని అన్నారు.

# మోడల్‌స్కూల్‌లో ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*రఘునాథపల్లి, మే 14 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలోగల మోడల్‌స్కూల్-జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకోసం పదవ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు ఈనెల 25వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 40, బైపీసీలో 40, సీఈసీలో 40, ఎంఈసీలో 40 మొత్తం 160సీట్లు ఉన్నాయని వివరించారు. ఏమైనా సందేహాలు ఉంటే పూర్తి వివరాలకోసం 9247992045 / 9908438726 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# శ్రీరేణుకా ఎల్లమ్మ గుడికి గేటు బహుకరణ

*పాలకుర్తి, మే 14 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో అత్యంత మహిమాన్వితమైన అమ్మవారు శ్రీరేణుకా ఎల్లమ్మ గుడికి గేటును బహుకరించారు. మంగళవారం అడ్డూరి మాధవరావు కుమారులు భూపాల్‌రావు, వెంకటేశ్వర్లు సంయుక్తంగా గుడి ప్రధాన ద్వారంకు గేటును అందించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గౌడసంఘం నాయకులు గ్రామస్థులు వారిని అభినందించారు.

# కారు ఢీకొని యువకుడి మృతి

*జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :*



బైక్‌పై వెళ్లుతున్న యువకుడిని వెనుకవైపు నుంచి కారు ఢీకొనడంతో మృతిచెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో నెలకొంది. ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి జనగామ జిల్లాకేంద్రంలోని పాలకేంద్రంకు చెందిన మునుకుంట్ల రవి (37) ప్రైవేటుగా ఉద్యోగం చేస్తున్నాడని, కాగా, తన పనిముగించుకుని ఇంటికి వెళ్లుతున్న క్రమంలో టీఎస్‌డబ్ల్యుఆర్ఎస్ స్కూల్ వద్ద తన స్ప్లెండర్‌ప్లస్ బైక్‌మీద వెళ్లుతుండగా హనుమాన్ గుడి ఎదురుగా యశ్వంతాపూర్ నుంచి జనగామకు వస్తున్న టాటా పంచ్‌కారు బైక్‌ను ఢీకొనడంతో రవి తలకు తీవ్రంగా గాయాలు కాగా చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు తెలిపారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారు నడుపుతున్న తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామానికిచెందిన దండెం ప్రతాప్ పోలీసుల అదుపులో ఉన్నాడని తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :*
మండలంలోని కొన్నె గ్రామంలో యాట వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నర్సయ్య, భిక్షపతి, పిట్టల బాలరాజు, యాట సత్తయ్య, కురాము వెంకటయ్య, గొట్టిరవి, కొంక కనకయ్య, శ్రీకాంత్, యాట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# శతవసంతంలోకి తిమ్మరాయినిపహాడ్ గ్రామం

**-సుందరంగా ముస్తాబైన గ్రామం**
**-విద్యుద్దీపాలతో వెలుగుతున్న పునీత రాయప్ప చర్చి**
**-నేటి నుండి మూడు రోజుల పాటు శతవసంత వేడుకలు**



చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా శతవసంతంలోకి అడుగుపెడుతున్న వేల ఆ గ్రామంలో ఇంటింటా సంతోషాలు వెల్లివిరుస్తుండగా గ్రామంతో పాటు ఆలయాలు సుందరంగా ముస్తాబై విద్యుద్దీపాలతో వెలుగొందుతున్న దృశ్యాలు మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో కనిపిస్తుంది. నాడు పాఖాల వట్టెవాగు పరివాహక ప్రాంతంలో కొద్దిపాటి ఇండ్లతో ఏర్పడిన గ్రామం నేటికి దినదినాభివృద్ధి చెందుతూ అన్ని రంగల్లో ఆదర్శంగా నిలుస్తూ జిల్లాలోనే గ్రామం ఓ ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. నాటి గ్రామ పెద్దలు చెప్పిన కథనం మేరకు గ్రామం 1924 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. పూర్తిగా వ్యవసాయ పాడిపరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. గ్రామంలో అత్యధికంగా క్రిస్టియన్ జనాభా ఉండటంతో ఎక్కడ చూసిన అందుకు సంబందించిన ఆలయాలు, చిహ్నాలు దర్శనమిస్తుంటాయి.

**-మూడు రోజుల పాటు శత వసంత వేడుకలు....**

కాగ గ్రామం ఏర్పడి వందో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా స్థానిక పునీత రాయప్ప చర్చి ఫాదర్ యాగారెడ్డి, ఇతర గ్రామ పెద్దలు పీఠాధిపతులు మూడు రోజుల వేడుకలకు సిద్దమయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 15న మధ్యాహ్నం అతిథులకు బందుమిత్రులకు స్థానిక కమ్యూనిటీ హాల్‌లో సహపంక్తి భోజనం సాయంత్రం 5.30గంటలకు గతంలో మరణించిన వారి ఆత్మ నిత్య విశ్రాంతి కొరకు సమిష్టి దివ్యబలిపూజ, అలాగే 16న సాయంత్రం దేవతస్వరూపంతో గ్రామ పురవీదుల్లో ప్రదిక్షణ, కొవ్వత్తుల సమర్పణ, రాత్రి 8.30గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, మే 17న ఉదయం 9.30గంటలకు పీఠాధిపతులచే సమిష్టి దివ్యబలిపూజ, సాయంత్రం 5.30గంటలకు ఫాదర్ పునీత రాయప్ప స్వరూపంతో గ్రామ పురవీదుల్లో ప్రదిక్షణ ఆశీర్వాద ప్రార్ధన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం హైదరాబాద్ అగ్రపీఠాధిపతులు పూల ఆంటోనితో పాటు సహఅర్చకులు ఉడుముల బాల, ఎండి.ప్రకాశం, చిన్నబత్తిని భాగ్యమ్మ, ప్రకాష్, దవన్‌కుమార్‌లు రానున్నారు.

**-ముస్తాబైన గ్రామం.. చర్చి...**

కాగా శత వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామంతో పాటు తెలంగాణలోని రెండవ అత్యంత విశాలమైన చర్చి, అలాగే తమ తమ ఇండ్లను ఎంతో సుందరంగా అలంకరించుకున్నారు. ముఖ్యంగా రాత్రి పూట చర్చి విద్యుద్దీపాలతో దేదీబ్యమానంగా వెలుగొందుతుంది. కాగా శత వసంతాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు బందు మిత్రులతో కళకళలాడుతోంది.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేటలో గేదెల దొంగలు అరెస్టు

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



గత కొంత కాలం నుంచి నర్సంపేట ఏరియాలో గేదెలను అపహరించుకొనిపోయే ముఠాను గ్రామస్తులు పట్టుకున్నారు. పట్టణంలోని సర్వాపురం 5వ వార్డులో సోమవారం రాత్రి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు రైతులు ఆరుబయట కట్టేసిన ఆవులను, గేదెలను దొంగతనంగా విడుచుకుపోతున్న క్రమంలో గ్రామస్తులు వారిని వెంబడించారు. వీరిలో మేరి అనే మహిళ పట్టుబడగా స్థంబానికి కట్టేశారు. మరో ముగ్గురు వ్యక్తు లు తప్పించుకొని పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయమై స్థానిక పోలీసులు విచారణ చేయాలని సర్వాపురం గ్రామస్తులు కోరుతున్నారు.

## ధాన్యాన్ని కాపాడేందుకు రైతుల ఇక్కట్లు

చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త



ఆరుగాలం కష్టపడి సాగు చేసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు మండలంలోని రైతులు పడరాని పాట్లుపడుతున్నారు. ప్రస్తుతం యాసంగిలో వరి కోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతన్నలు ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో సిద్దంగా ఉంచుకున్నారు. కాగా రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సంతో ధాన్యం తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం సాయంత్రం వాతావరణంలో మార్పులు వచ్చి గాలి దుమారం వీయడంతో రైతులంతా ధాన్యాన్ని కాపాడుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. కల్లాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడువకుండా ఉండేందుకు పరదాలు కప్పుతున్నారు. చేతికందిన పంట చివరి దశలో నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి ఉపద్రవ వచ్చిపడుతుందో అని రైతులు నానా తంటాలు పడుతున్నారు. కాగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా కొనుగోళ్ల ఆలస్యం కాకుండా వేగవంతం కావాలని రైతులు కోరుతున్నారు. కాంటాలు ఆలస్యమైతే ధాన్యం వర్షానికి తడిచే ప్రమాదం ఉందంటున్నారు.

## భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

భద్రాచలంటౌన్, మే14, ప్రభాతవార్త :

మహబూబాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినిడి వినోద్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పోలింగ్ సరళి తెలియపరుస్తుందని అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు ఉత్సాహంగా పనిచేశారని అన్నారు. భారీ మెజార్టీ వచ్చేందుకు అవిరళ కృషి సల్పిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీ భద్రాచలం నియోజకవర్గంలోనే వస్తుందని వినోద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాలివాన బీభత్సం ఇండ్లు ధ్వంసం

**-ఒక వ్యక్తి తలకు తీవ్ర గాయాలు**

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



గాలివాన బీవత్సానికి ఇండ్ల రేకులు కొట్టుకుపోయి ఇండ్లు ధ్వంసమైన సంఘటన నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, బుచ్చినాయక్‌తండ గ్రామాలలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం కూడిన వర్షం బీవత్సానికి చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన భూషబోయిన తిరుపతి అనే వ్యక్తి ఇంటి రేకులు ధ్వంసమై ఇంట్లో ఉన్న తిరుపతి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఇదే గ్రామపంచాయతీ శివారు బుచ్చినాయక్‌తండాకు చెందిన అజీనమర రవి అనే గిరిజన కుటుంబం ఇంటిపై కప్పు గాలివాన బీవత్సానికి కొట్టుకుపోయాయి. ఈ సందర్భంగా బాధితులు తిరుపతి, రవి మాట్లాడుతూ అకాల వర్షాలు గాలివానతో వచ్చిన సంఘటన వల్ల వారు నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## నేడు ఆల్‌పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత నేత్రవైద్యశిబిరం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ రోడ్డులో గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయం నందు బుధవారం కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌లోని శరత్ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి సమస్య కలిగిన వారిని ఆసుపత్రి వాహనంలో తీసుకుని వెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి తీసుకుని వస్తారని, క్యాటరాక్ట్ కలిగిన వారికి ఉచితంగా మందులు, రవాణా సౌకర్యం కల్పించి ఆపరేషన్‌లు నిర్వహించి తిరిగి భద్రాచలంలోని కార్యాలయం వద్ద దింపుతారని తెలియజేశారు. కార్యాలయానికి వచ్చే వారు తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకురావాలని, ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారని, అలాగే ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రకటనల విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తిలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నర్సంపేట, మే 14, ప్రభాతవార్త



ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మోర్తీ కోసం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో నిరంతరం శ్రమించిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అనుబంధ సంఘాల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, పార్టీ సీనియర్ నాయకులకు, మహిళలకు, విద్యార్థులకు, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరు మహాశయులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు పేరు పేరునా కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం సౌకర్యాలు కల్పించిన రెవెన్యూ పోలీసు, ఎన్నికల సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, స్టాఫ్‌నర్సు సబిత, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత





## ఈవీఎంల తరలింపు ప్రక్రియ పూర్తి

### స్ట్రాంగ్‌రూమును తనిఖీ చేసిన జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్

**ఖమ్మం, మే 14, ప్రభాతవార్త:**
ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌లలో ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్‌తో జి కోల్టేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం,అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబందించిన ఈవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపరిచామని తెలిపారు.ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్‌రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎంలకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్ స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24/7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూంకు అన్ని వైపులా సిసి కెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసి కెమెరాల పుటేజ్‌లు చూడడానికి టెలి విజన్‌లు ఏర్పాటు చేశామన్నారు.సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్దులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్‌లో సిసి కెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్‌రూంల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్‌సురభి, బి.సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం.రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, తహాశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు అభినందనలు

### -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా





**భద్రాచలం ప్రభాతవార్త:**
మహబూబాబాద్ (ఎస్‌టీ) పీసీ 119-(ఎస్‌టీ) భద్రాచలం నియోజకవర్గంలోని పార్లమెంటు ఎన్నికల ఓటర్ ప్రక్రియ సెక్టర్ల వారీగా అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరగడంతో ఏఎస్‌పి పారితోష్ పంకజ్, ఏఆర్ఓ దామోదర్ రావు, పోలింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం రాత్రి భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోలింగ్ సామాగ్రి తీసుకొని వచ్చిన పోలింగ్ సిబ్బంది నుండి పోలింగ్ సామాగ్రి ఈవీఎం మిషన్ వివి ప్యాట్లు తీసుకొని భద్రపరిచిన సామాగ్రిని రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలో 176 పోలింగ్ స్టేషన్‌లలో సెక్టార్ల వారీగా వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లకు వెళ్లిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఉదయం 5:30 గంటలకు ఏజెంట్లు సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ పర్సంటేజ్‌ను జిల్లా పోలింగ్ అధికారికి పంపించడంతో ఆ నియోజకవర్గం యొక్క పోలింగ్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరుగుతుందని పై అధికారుల దృష్టికి రావడం చాలా సంతోషమని అన్నారు. మారుమూల సమస్యాత్మక మండలాలైన చర్ల, దుమ్ముగూడెం పోలింగ్ స్టేషన్‌లలో సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌ల పోలింగ్ ప్రక్రియ ముగియగానే ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో పోలింగ్ సామాగ్రిని ముందుగా తెప్పించుకోవడంతో ఎటువంటి తప్పిదాలు జరగలేదని అన్నారు.. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్‌లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రెండు బస్సుల చొప్పున కేటాయించి, 176 పోలింగ్ స్టేషన్‌లకు గాను 25 మంది సెక్టట్ అధికారులు, 120 మంది మైక్రో అబ్జర్వర్లు, ప్రతి పోలింగ్ స్టేషన్‌కు పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, రిజర్వ్‌గా పోలింగ్ సిబ్బందితో కలిపి 844 మందిని పంపడంతో పోలింగ్ ప్రక్రియ చాలా సులభంగా జరిగిందని అన్నారు. అదేవిధంగా సెక్టార్ల వారీగా తిరిగి పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్‌లకకు ఎండాకలంను దృష్టిలో పెట్టుకొని వారు అలసటకు గురికాకుండా ముందు జాగ్రత్తగా గ్లూకోస్ డీ పాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్‌లలో కరెంటు, మంచినీటి సౌకర్యంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్‌ల వారీగా నియమించబడ్డ సెక్టర్ అధికారులు వారి రూటులవారీగా పోలింగ్ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు కొన్ని పోలింగ్ స్టేషన్‌లలో ఓటు వేయడానికి లైన్‌లో ఉండడంతో వారికి ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సిబ్బందిని తీసుకొని రావడం జరిగిందని, సెక్టరల్ అధికారుల నుండి మొదలకొని పిఓలు, ఏపీవోలు, ఓపీఓలు, పోలింగ్ స్టేషన్‌లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసినట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతారణంలో పోలింగ్ ప్రక్రియ జరిగే విధంగా కృషి చేశారని ఆమె అన్నారు. పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఓటింగ్ ప్రక్రియ జరిగిన ఈవీఎం మిషన్లు వివి ప్యాట్లు ఇతర సామాగ్రి అన్ని కరెక్ట్‌గా ఉన్నాయా లేవా సరిచూసుకొని వివి ప్యాట్లు ఈవీఎం మిషన్‌ల సీలు ఏఆర్ఓ పరిశీలించి వాటిని పెట్టెలలో భద్రపరిచి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక భద్రత నడుమ తీసుకొని వెళ్లి స్ట్రాంగ్ రూములలో చేరవేయాలని అన్నారు. అనంతరం పోలింగ్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎటువంటి తప్పిదాలు లేకుండా అన్ని పూరించి భద్రపరచాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించిన పోలింగ్ సిబ్బందితో పాటు సెక్టరల్ అధికారులకు ఎన్నికల సామాగ్రి చేరవేయడానికి పనులు చేసిన వర్కర్లకు అలాగే పోలీస్, సిఆర్పిఎఫ్ జవాన్లకు, వైద్య బృందానికి, గ్రామపంచాయతీ వర్కర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, నయాబ్ తహసిల్దార్ ఎలక్షన్ మహీధర్, ఏఈఓ వెలుపల శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



**కొత్తగూడెం లీగల్, మే 14 - ప్రభాతవార్త:**
జిల్లా కోర్టులో జూన్ 8వ తేదీన శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వారి మీద కానీ, మీ బంధువుల మీద కానీ ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూ తగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలీఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైం కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతీయ లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయండి

**ఖమ్మం లీగల్, మే 14, ప్రభాతవార్త:**



జూన్ 8న నిర్వహించుటకు జాతీయ లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయాలని, దీని నిమిత్తమై తక్షణం చర్యలను ప్రారంభించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం న్యాయమూర్తి లోక్‌ఆదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను ఇతర న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ప్రత్యేక శ్రద్ధతో గుర్తించి కక్షిదారులకు నోటీసులు పంపేలా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి మెజిస్ట్రేట్‌లను ఆదేశించారు. చెల్లని చెక్కుల కేసులు, భార్యభర్తల మద్యతగాదాలు పరిష్కారానికి సంబంధించిన అన్ని కేసులు కూడా పరిష్కారమవుతాయి కాబట్టి అలాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ద కనబర్చాలన్నారు. కక్షిదారులకు లోక్‌ఆదాలత్ ప్రయోజనాలను వివరించి వారిని రాజీదిశగా ప్రోత్సహించాలన్నారు. సివిల్ కేసులో ముఖ్యంగా రుణ వసూల కేసుల్లో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించే విధంగా రాజీ పడవచ్చని, ఇట్టి కేసులో లోక్ ఆదాలత్ ఇచ్చే ఆవార్డును చట్ట ప్రకారం అమలు చేయవచ్చన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.ఉమాదేవి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వి.అపర్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.వి.చంద్రశేఖర్‌రావు, అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.కల్పన, రెండవ అదనపు మెజిస్ట్రేట్ వై.బిందు ప్రియ, మూడవ అదనపు మెజిస్ట్రేట్ వి.మాధవిలు పాల్గొన్నారు.

## ఓపెన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోండి

### - ఖమ్మం డిస్టిక్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ మనోజ్‌కుమార్

**కార్పొరేషన్, మే14, ప్రభాతవార్త:**
ఖమ్మం, భద్రాద్రి జిల్లా జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 2న నిర్వహించనున్న మహిళా, పురుషుల ఓపెన్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిస్టిక్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ మనోజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం నగరంలోని టిఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం నాలుగు గంటలకు ఓన్లీ ఖమ్మం ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ జరుగుతుందని ఇది కేవలం ఎంకరేజ్‌మెంట్ కోసమే వారు తెలియజేశారు. ఒక్కొక్క కాంపిటిషన్‌కు ఎంట్రీ ఫీజు రూ.300/-లు ఉంటుందన్నారు. ఇందులో కాంపిటిషన్ సర్టిఫికేట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో మాస్టర్లు కూడా పాల్గొనవచ్చన్నారు. ఈ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సెలక్ట్ అయిన వారు జూలైలో 6,7లో జరిగే సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో అర్హతను పొందుతారన్నారు. క్రీడాకారులందరికి టిఫిన్, బోజనం ఏర్పాటు చేయబడుతుందన్నారు.ఈ పోటీలో పాల్గొను క్రీడాకారులందరు రౌండ్ నెక్ టీ షర్టు, షాట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సిహెచ్ మనోజ్‌కుమార్ 9704882828, జె.సతీష్‌కుమార్ 9701160406 నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

# సైబర్ నేరాలపై పోలీసుల ఉక్కుపాదం

## -సిఐ హతిరాంనాయక్

మరిపెడ,మే14,(ప్రభాతవార్త)

పెరుగుతున్న టెక్నాలజికి అనుగుణంగా సైబర్ నేరాలు సైతం విపరీతంగా పెరిగిపోతున్నాయని ఈ నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు అవలంబిస్తున్నామని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ హతిరాంనాయక్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు కొత్తపుంతలు తొక్కుతూ వివిధ రంగాలకు విస్తరిస్తుందన్నారు. నేటి టెక్నాలజి మనిషి జీవితంలో భాగమైపోయి ఒదని జనాభా కంటే ఎక్కువగా సెల్‌ఫోన్‌లు వాడటం వలన సైబర్ నేరాలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని మైనర్లు వాహనాలు నడిపితే సహించేది లేదన్నారు. అట్టి యజమానిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు ప్రతి ట్రాక్టర్ వెనుకగాల రెడియం స్టిక్కర్‌లు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. న్యాయాన్ని, ధరాన్ని



కాపాడుతూ సామాన్య ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవ చేయడమే పోలీసుల కర్తవ్యం అన్నారు. టెక్నాలజి ఎంత పెరుగుతుందో టెక్నాలజి కూడా అదేస్థాయిలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేరాలను అరికట్టేందుకు టోల్ ఫ్రి నెంబర్ 1930ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెల్‌ఫోయిందని అధైర్యపడొద్దని కేంద్రప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సిఈఐఆర్‌లో తమ వివరాలు నమోదు చేస్తే ఫోన్ ఎక్కడుందో తెలుసుకునే అవకాశం ఉందన్నారు. సిఐ వెంట ఎస్సైలు ఎస్.కె తాహెర్‌బాబా, గంధ్ర సంతోష్ ఉన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల



# వడదెబ్బతో వ్యక్తి మృతి

మహబూబాబాద్ నె(ప్రెస్‌సెంటర్,మే14,(ప్రభాతవార్త)



వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం శివారు బట్టుతండాలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికల్లో తన ఓటుహక్కు వినియోగించుకుని తిరిగి ఇంటికి రాగా ఎండవేడికి వడదెబ్బకు గురికావడంతో రాత్రి సమయంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి బార్య ద్వాలి ఉండగా ఇద్దరు కుమారులు ఇదివరకే చిపోవడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. కాగా విషయం తెలుసుకున్న జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్‌రామరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# యాక్సిడెంట్ కేసులో ఒకరికి సంవత్సరం జైలుశిక్ష, జరిమాన

## -ఎస్సై తాహెర్‌బాబా

మరిపెడ,మే14,(ప్రభాతవార్త)



మరిపెడ బంగ్లాకు చెందిన ఒకరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఒక సంవత్సరం జైలుశిక్షతో పాటు జరిమానా విదించారని ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో తెలిపిన వివరాల ప్రకారం 2014సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన భూక్య లక్ష్మణ్ తన ద్విచక్ర వాహనంపై దంతకుంట తండా నుండి మరిపెడకు వెళ్తుండగా పెద్దనాగారంకు చెందిన బానోత్ రమేష్ ఎపి36 3720 నెంబరు గల ట్రాక్టర్‌ను అజాగ్రతగా నడిపి ఫణిభవాని గుడి దగ్గర ద్విచక్ర వాహనాన్ని ఢికొనగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లక్ష్మణ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. 2014లో మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో మంగత్య పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై నాగభూషణం కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బానోత్ రమేష్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు 1500జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రామ్‌నారాయణను తొర్రూరు డిఎస్పి సురేష్, సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబాలు అభినందించారు.

# పంతులు తండాలో

## పొంచి ఉన్న విద్యుత్ ప్రమాధం

## పట్టించుకోని విద్యుత్ అధికారులు

దంతాలపల్లి,మే 14, (ప్రభాతవార్త)



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని బీరిశెటిగూడెం శివారు పంతులు తండాలో విద్యుత్ స్థంభం విరగడానికి సిద్దంగా ఉండి,ఏ సమయంలో విరుగుతుందో,ఏలాంటి ఘోరమైన విద్యుత్ ప్రమాధం జరగునుందోనని తండావాసలు క్షణంక్షణం అందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా పలువురు తండాకు చెందిన ప్రజలు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ....పలుమార్లు విద్యుత్ ఏఈకి విద్యుత్‌స్థంభం విషయమై పలుమార్లు సమాచారం ఇచ్చి మరమత్తులు చేయాలని కోరినప్పటికి ఏలాంటి ప్రయోజనం లేదని అసలు తమగోడు విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వీస్తున్న గాలులకు విద్యుత్‌స్థంభం ఏ క్షణమైన విరుగొచ్చునని,తరువాత తండాలో జరిగే విద్యుత్ ప్రమాధానికి విద్యుత్ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని తండావాసులను విద్యుత్ ప్రమాధం నుండి కాపాడాలని కోరుతున్నారు.



# దోషులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షించాలి

## -జర్నలిస్టుపై దాడికి నల్లబ్యాడ్జిలతో నిరసన

బయ్యారం,మే14,(ప్రభాతవార్త)

మహబూబాబాద్‌జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. తాజాగా తన ఇసుక మాఫియా గురించి వార్త రాశాడనే అక్కసుతో జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన సత్తిరెడ్డి అనే వ్యక్తి బయ్యారం మండల దిశ రిపోర్టర్‌గా పనిచేస్తున్న నాయిని ఇంద్రరెడ్డిపై కర్రతో దాడిచేసి హత్యాయత్నం చేయడాన్ని అఖిలపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో పోలింగ్‌కేంద్రం వద్ద విదుల్లో ఉన్న జర్నలిస్టుపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఖండించారు. రిపోర్టర్‌పై దాడిచేసిన ఇతనిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ దాడిని నిరసిస్తూ బయ్యారం అఖిలపక్షం నేతలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు మంగళవారం నల్లబ్యాడ్జిలతో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేసి అనంతరం విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బయ్యారం పోలీసులు పటిష్ఠంగా కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి, ఉప్పలపాటి దినేష్, ప్రకాష్‌రెడ్డి, నర్సింహరావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, చంద్రమౌళి, నవీన్, సంపత్, గణేష్, మహేష్, వెంకట్రాం, మునేందర్, వినయ్, కపిల్, నాయకులు వెంకన్న, మోహన్, రాకేష్, వీరభద్రం, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్, రాజు, కీర్తిఉదయ్, లెనిన్, గోపి, శ్రీకాంత్, గణేష్, సందీప్ తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ఎంపిగా బలరాంనాయక్ గెలుపు ఖాయం

నెల్లికుదురు,మే 14, (ప్రభాతవార్త)



మహబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ బారీ మేజారిటో గెలువడం ఖాయమని,దానికి నిదర్శనం ఆదివారం జరిగిన పోలింగ్ అనంతరం ప్రజలు కాంగ్రెస్‌కే మద్దతు తెలిపినట్లు బహిరంగానే చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసంపట్ల సంతృప్తం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మానిపెస్టోను అమలు చేయడాన్ని ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు.త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో పంటరుణమాఫీ,మహిళలకు ఆర్థిక చేయూత,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ తిరుగులేని శక్తిగా తయారైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గిరిజన విద్యార్థులకు ఎన్ఓఎస్ ఆన్‌లైన్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏటూర్‌నాగారం, మే 14, (ప్రభాతవార్త):

ములుగుజిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ స్కీం (ఎన్ఓఎస్)ఆన్‌లైన్ ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ (టిడబ్ల్యు) మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. విదేశాల్లో మాస్టర్ లెవల్ పిహెచ్‌డి మరియు పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్ చదవాలనుకునే విద్యార్థినీ, విద్యార్థులు ఈ స్కీంకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 31-5-2024 లోగా హెచ్‌టిటిపిఎస్:// ఓవిఐఆర్ఎస్ఇఎఎస్. టిఆర్ఐబిఎల్. జీవోవి.ఐఎన్ కు లాగిన్ అవ్వాలని కోరారు.

# గాయపడిన కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరయ్య

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అయిన కనుబుద్ది దేవా తండ్రి శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మంగళవారం కే.లక్ష్మీపురం గ్రామంలో క్షతగాత్రుడు శ్రీనివాసరావును పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, అడబాల వెంకటేశ్వరరావు, పరిమి శ్రీనివాసరావు, పూజారి సూర్యచంద్రరావు, వాసిరెడ్డి సాంబశివరావు, కనుబుద్ది దేవా, కొల్లాపూడి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పే స్లిప్‌లు అందజేయాలి

## -మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకులు వినతి

మణుగూరు, (ప్రభాతవార్త), మే 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 7 తేదీ కల్లా వేతనాలు చెల్లింపు, పే స్లిప్‌లు అందజేయాలని కోరుతూ ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.నాగేశ్వరరావు, రవి, రాములు, రజాబ్‌అలీ, చందు, శ్రీను, శివకృష్ణ, దాసు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడిలో వ్యక్తిపై కేసు నమోదు

మహబూబాబాద్,మే14,(ప్రభాతవార్త)

జిల్లాలోని జర్నలిస్టు అయోధ్య రామయ్యపై దాడికి పాల్పడ్డ వేల్పుల రాజుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై దీపిక తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జర్నలిస్టు అయోద్యరామయ్య ఈ నెల 13న న్యూస్ కవరేజ్‌లో భాగంగా గాంధీపురానికి వెళ్లగా అక్కడ వేల్పుల రాజు అనే వ్యక్తి పాత గొడవలను దృష్టిలో ఉంచుకొని రామయ్య బైక్‌ను అడ్డగించి అతనిపై దాడికి పాల్పడ్డాడు. అయోద్య రామయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### -ఎన్ఎఫ్ఎం ప్లాంటేషన్‌ను సందర్శించిన కన్జర్వేటర్



అశ్వాపురం,మే14,ప్రభాతవార్త: అడవుల సంరక్షణ అందరి బాధ్యతని అశ్వాపురం రేంజ్‌పరిధిలో అడవులకు పూర్వవైభవం తెచ్చేందుకు అంతా సమిష్టిగా కృషి చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ కన్జర్వేటర్ భీమా నాయక్ అన్నారు.



అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం పరిధిలోని తుమ్మలచెరువు బీట్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గత మూడుసంవత్సరాలుగా చేపడుతున్న (ఎన్ఎఫ్ఎం)నాచురల్ ఫారెస్ట్ మెయింటెనెన్స్ ప్లాంటేషన్‌ను మంగళవారం ఆయన జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ మరియు వైల్డ్ లైఫ్ పాల్వంచ డివిజన్ అధికారి బాబుతో కలిసి సందర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రేంజ్‌పరిధిలోని అడవిలో ఇంకుడుగుంతలు తవ్వుతున్న కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ తుమ్మలచెరువు బీట్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## యువ ఓటర్లందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారు



పాల్వంచ టౌన్, మే 14 - ప్రభాతవార్త: కొత్తగా ఓటుహక్కు పొందిన యువ ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని, వారంతా కాంగ్రెస్‌కే ఓటు వేశారని ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు ముక్తేవి గిరీష్ అన్నారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓట్లు పడ్డాయని అన్నారు. ప్రజల నాడి అర్థమైందని, పోలింగ్ సరళిని బట్టి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ రామసహాయం రఘురామిరెడ్డి విజయం సాధించబోతున్నారని జోష్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అన్ని కాలేజీల్లో తిరిగి యువ ఓటర్లను కలుసుకొని చైతన్యవంతులను చేయడం జరిగిందని అన్నారు.

## ఈసారి రాష్ట్రంలో బీజేపీ గెలవడం ఖాయం

### - బీజేపీ అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు




పాల్వంచ టౌన్, మే 14 - ప్రభాతవార్త: సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని బట్టి ఈసారి రాష్ట్రంలో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని, మూడోసారి మోదీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ కొట్టబోతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ పార్టీపై, ప్రధాని మోదీపై ఉన్న నమ్మకంతో ప్రజలంతా కమలం గుర్తుకు ఓట్లు వేశారని, జిల్లాలో తాండ్ర వినోదరావుకు అత్యధిక మెజార్టీ వస్తుందని అన్నారు. బీజేపీ పార్టీకి ఓట్లు వేసిన అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రముగ్ధులను చేసిన శ్రీస్వామి వారి పట్టాభిషేకం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : బుధవారం పుష్యమి నక్షత్రంను పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని బేడా మండలంలో శ్రీస్వామికి నిత్యకళ్యాణం అనంతరం పట్టాభిషేకం జరిగింది. ఈ



సందర్భంగా శ్రీరామచంద్రస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పట్టాభిషేక మహోత్సవాన్ని అర్చకస్వాములు వైభవంగా నిర్వహించారు. అనేకమంది భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించి పునీతులయ్యారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డి గెలుపు నల్లేరుపై నడకే

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ, మే 14 - ప్రభాతవార్త: ఖమ్మం పార్లమెంట్‌కు సోమవారం జరిగిన ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు నల్లేరుపై నడకేనని, తెలంగాణ రాష్ట్రంలోనే అధిక మెజార్టీతో విజయం సాధించనున్నారని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, రైతుబంధు త్వరలో ఇవ్వనున్న రుణమాఫీ పథకాల పట్ల ప్రజలందరూ ఆకర్షితులై ఈ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి మెజార్టీ సీట్లు సాధిస్తాయని సర్వేలు తెలుపుతున్నాయన్నారు. అఖిల భారత కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలు, మిత్రపక్షాలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అవిశ్రాంతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఎన్నికలు సజావుగా సాగలేనందుకు కృషి చేసిన ప్రభుత్వ అధికారులకు పోలీస్‌శాఖ వారికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

### - జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి



కొత్తగూడెం అర్బన్, మే 14 - ప్రభాతవార్త: ప్రజలకు ఎవరు వస్తే మేలు జరుగుతుందో బాగా తెలుసునని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పునరావృతం అవుతాయని జిల్లా కాంగ్రెస్ నాయకుడు తూము చౌదరి అన్నారు. సోమవారం జరిగిన ఓటింగ్‌లో అత్యధిక మెజార్టీతో రామసహాయం రఘురామిరెడ్డి గెలవడం ఖాయమని అన్నారు. ఖచ్చితంగా ఆయన పార్లమెంట్‌లో అడుగుపెడతారని, జిల్లాకు మరింత నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారని, ఓట్లు వేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓట్లు వేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు



లక్ష్మీదేవిపల్లి, మే 14 - ప్రభాతవార్త: మండల ప్రజలందరూ చైతన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని సీనియర్ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని, మూడోసారి ఎంపీగా నామా నాగేశ్వరరావు తెలంగాణ వాణిని పార్లమెంట్‌లో వినిపించి జిల్లాను మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పల్లపోతు ప్రసాదరావు

మధిరరూరల్, మే 14, ప్రభాతవార్త: మధిర శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్, సేవసమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు సహా 20కుటుంబాల వారు మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మల్లు నందిని కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రసాదరావుతోపాటు పబ్బతి రమేష్, జంగాల మురళీ, కేతేపల్లి ఉపేందర్, ఆత్మకూరు చంద్రశేఖర్, కేతేపల్లి సరోజ, సీతరాములు, రాజబ్రహ్మం, రామారావు, లక్ష్మణ్, నవీన్, వంశీ, కార్తీక్, కొత్తూరు రమేష్, ఎండీ.నజీర్, బింగి వసంతకుమార్, సుధాకర్, శ్యాంప్రసాద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిరియాల రమణగుప్తా, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, దారా బాలరాజు, బొమ్మకంటి హరిబాబు, అనిల్‌కుమార్ నెహ్రూ, పారుపల్లి విజయ్, చెరుకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ, టీవీ.రెడ్డి, మాగం ప్రసాద్, కోనా నర్సింహారావు, సందీప్, శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ పాల్గొన్నారు.

# చెప్పుడు మాటలతో ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారు

### పార్టీలో చేరిన వారిని కాదనడం సరైంది కాదు
### మాపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలి
### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఫైర్

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



ఎలాంటి కల్మషం లేని వ్యక్తిగా ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కొందరు తమ చెప్పుడు మాటలతో ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని, సంవత్సరాల తరబడిగా పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను దూరం పెట్టిస్తున్నారని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తీవ్రంగా ఆరోపించారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన ఆవేదనను, ఆక్రోషాన్ని వెళ్లగక్కారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న తనను అనేక అవమానాలకు గురి చేసారని, ముఖ్యమంత్రి పాల్గొన్న సభావేదిక మీదికి ఆహ్వానించకుండా చేసారని అన్నారు. మొన్నటికి మొన్న తనను పార్లమెంటు పార్టీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సభ్యుడిగా ప్రకటిస్తే తాను గాంధీభవన్ నుండి ఇక్కడికి తిరిగొచ్చేసరికే తన నియామకంపై దుష్ప్రచారం చేసారని, తన నియామకం రద్దు చేసినట్లు సోషల్‌మీడియాలో ప్రచారం చేసి అవమానకరంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికీ తాను ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీవారితో జూమ్ మీటింగ్‌లలో పాల్గొంటున్నట్లు కత్తి స్వామి స్పష్టం చేసారు. అసెంబ్లీ ఎన్నికల ముందు, తర్వాత జరిగిన పరిణామాలు ఏమున్నప్పటికీ తామంతా కాంగ్రెస్‌పార్టీ కోసమే పని చేస్తున్నామని, అసెంబ్లీ ఎన్నికల్లో మురళీనాయక్ గెలుపు కోసం కృషి చేసామని, ఇప్పటి పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ గెలుపు కోసం కష్టపడ్డామని స్పష్టం చేసారు. ఇన్నేళ్లుగా పట్టణ ప్రాంతాల్లో, ఎసి గదుల్లో గడిపి తీరా ఎన్నికల ముందు ప్రత్యక్షమైన కొంతమంది వ్యక్తులు పార్టీ పెద్దల వద్ద తమ మనుగడ కొరకు కుటిలంగా వ్యవహరిస్తూ పార్టీని నమ్ముకొని పని చేస్తున్నవారిని అడుగడుగునా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. వారి చెప్పుడు మాటలతో ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తు పార్టీలో అనైక్యతకు ఆజ్యం పోస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రాంతాల్లో పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని, ఇక్కడ కూడా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరుతామని ముందుకొచ్చిన వారిని పార్టీలోకి రానివ్వకుండా ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇస్తూ అడ్డుకుంటున్నారని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో తన ద్వారా పార్టీలో చేరిన వారిని కాదంటూ వారికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధాలు లేవని ప్రచారం చేయడం సరైందికాదన్నారు. గతంలో కేంద్ర మంత్రిగా బలరాంనాయక్ చేసిన అభివృద్ధి పనులను చూసిన వారు ఈసారి ఆయన గెలుపును కోరుకున్నారని, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు కూడా అన్ని స్థాయిల్లో బలరాంనాయక్‌కే భారీగా ఓట్లు పడే విధంగా హోరాహోరీగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. తమను కాదన్నా పార్టీకి, డిసిసి అధ్యక్షుడికి, ఎమ్మెల్యేకు కట్టుబడి బలరాంనాయక్ కొరకు మండలంలో ప్రచారం నిర్వహించామని, అయితే తాము బిఆర్ఎస్, బిజెపి వారి నుండి ఏదో ఆశించినట్లు తమపై ఎమ్మెల్యే వద్ద తప్పుడు ఫిర్యాదులు చేసిన వ్యక్తులు దానిని నిరూపిస్తే తాము అందుకు శిక్షను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని, నిరూపించలేకపోతే చాడీలు చెప్పిన వ్యక్తులు ఏ శిక్షకు ఉంటారో ముందుకు రావాలని కత్తి స్వామి సవాల్ విసిరారు. ఇప్పటికైనా గూడూరు మండలంలో కాంగ్రెస్‌పార్టీలో నెలకొని ఉన్న పరిస్థితులను చక్కదిద్దే విధంగా డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యేతో పాటు పార్టీ అధిష్టానం అవసరమైన విధంగా స్పందించాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించే విధంగా పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తెచ్చి ఎన్నికల రణానికి సిద్ధం చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని కష్టపడ్డ పార్టీ శ్రేణులందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై పార్టీ శ్రేణులు ధృష్టి సారించాలని, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మండలంలోని గ్రాడ్యుయేట్స్ ఓట్లన్నీ వేయించే విధంగా ప్రచార రంగంలోకి దిగాలని కత్తి స్వామి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, పెదకాసు కుమారస్వామి, చల్ల వెంకట్‌రెడ్డి, హెచ్చు శివకృష్ణ, పెసరి శివ, కట్ల విష్ణు, శేఖర్‌రెడ్డి, కుమార్, అన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# వేంకటేశ్వరస్వామి ఆలయంలో మండల పూజ

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి, గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మండల పూజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, బిజెపి రాష్ట్ర కమిటి సభ్యుడు లింగాల సుధీర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం మండల పూజ పేరుతో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. . ఆరోజు ఉదయం నుండి స్వామి వారికి మూల మంత్ర హవనము, మూర్తి మంత్ర హవనము, 25 కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. సుధీర్‌రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. పెద్ద సంఖ్యలో గ్రామానికి చెందిన భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# బలరాంనాయక్‌కు బ్రహ్మరథం పట్టారు

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేసారు. గూడూరులో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేంద్ర మంత్రిగా బలరాంనాయక్ ఈ ప్రాంతానికి అందించిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ చేపడుతున్న అభివృద్ధి పనులతో ప్రజలు సంతృప్తి చెంది బలరాంనాయక్‌ను గెలిపించుకోవాలన్నా తపనతో ఓటింగ్‌లో పాల్గొన్నారన్నారు. పార్టీ శ్రేణులు కూడా మండలంలో బలరాంనాయక్‌కు మెజారిటీ అందించేందుకు విశేషంగా కృషి చేసారని, వారందరికీ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. మండలం నుండి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి 7 వేల మెజారిటీ ఇవ్వగా ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. భారీ మెజారిటీతో బలరాంనాయక్ గెలుపు ఖాయమన్న విశ్వాసం పార్టీ శ్రేణుల్లో బలంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, మధు, కొమ్మాలు, స్వామి, వీరస్వామి, యాకయ్య, సతీష్, శ్రీనివాస్, శంకర్, సంపత్, రవిసింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో ఈనెల 19 నుండి నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు పట్టణవాసులు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌లు కోరారు. బ్రహ్మత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ రూపొందించేందుకు ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ప్రణాళికనే తిరిగి కొనసాగించాలని, ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు కుల సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని తీర్మానించారు. బ్రహ్మత్సవాలు కొనసాగినన్ని రోజులు ప్రతి రోజు మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు దాతల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. పనుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసారు. అన్ని కమిటీలకు చెందిన సభ్యులు అంకితభావంతో కృషి చేసి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన కరపత్రాలను కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపూరు వెంకట్‌రెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, కాల్సాని వేణుమాధవరెడ్డి, మెరెడ్డి సురేందర్, వాంకుడోతు కొమ్మాలు, మేర్గు నరేష్, మేర్గు మల్లయ్య, బల్సుకూరి సంపత్, శివరాత్రి సంపత్, ఆర్ యాకయ్య, సారంగం, పాండవుల మల్లయ్య, బండారు కుమారస్వామి, సిహెచ్ నరేష్‌లతో పాటు హనుమాన్ భక్త మండలి సభ్యులు, లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*



గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో ఈనెల 19 నుండి నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు పట్టణవాసులు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌లు కోరారు. బ్రహ్మత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ రూపొందించేందుకు ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ప్రణాళికనే తిరిగి కొనసాగించాలని, ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు కుల సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని తీర్మానించారు. బ్రహ్మత్సవాలు కొనసాగినన్ని రోజులు ప్రతి రోజు మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు దాతల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. పనుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసారు. అన్ని కమిటీలకు చెందిన సభ్యులు అంకితభావంతో కృషి చేసి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించిన కరపత్రాలను కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపూరు వెంకట్‌రెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, కాల్సాని వేణుమాధవరెడ్డి, మెరెడ్డి సురేందర్, వాంకుడోతు కొమ్మాలు, మేర్గు నరేష్, మేర్గు మల్లయ్య, బల్సుకూరి సంపత్, శివరాత్రి సంపత్, ఆర్ యాకయ్య, సారంగం, పాండవుల మల్లయ్య, బండారు కుమారస్వామి, సిహెచ్ నరేష్‌లతో పాటు హనుమాన్ భక్త మండలి సభ్యులు, లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

**- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 68.86 శాతం పోలింగ్ నమోదు**
**- ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగానికి, ప్రజలకు అందరికీ ధన్యవాదాలు**
**- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సగటున 68.86 శాతం పోలింగ్ నమోదయ్యిందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మొత్తం 18,24,466 మంది ఓటర్లకు గాను 12,56,301 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్‌లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 6,29,512 ఉండగా, పురుష ఓటర్లు 6,26,704 మంది, ఇతరులు 85 మంది ఓటు వేశారని అన్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలైన ఓటింగ్‌ను పరిశీలిస్తే, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మొత్తం 2,54,110 మంది ఓటర్లకు 2,00,158 ఓటర్లు (78.77 శాతం) ఓటు హక్కు వినియోగించు కున్నారని, పాలకుర్తి 2,55,524 మంది ఓటర్లకు 1,82,515 ఓటర్లు ( 71.43 శాతం) పరకాలలో 2,22,383 మంది ఓటర్లకు 1,70,916 ఓటర్లు ( 76.86 శాతం) వరంగల్ పశ్చిమలో 2,83,446 మంది ఓటర్లకు 1,49,320 ఓటర్లు (52.68 శాతం), వరంగల్ తూర్పు 2,58,495 మంది ఓటర్లకు 1,68,234 ఓటర్లు (65.08 శాతం), వర్ధన్నపేటలో 2,73,766 మంది ఓటర్లకు 1,97,763 ఓటర్లు ( 72.24 శాతం), భూపాల పల్లిలో 2,76,752 మంది ఓటర్లకు 1,87,395 ఓటర్లు (67.71 శాతం) తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని కలెక్టర్ వివ రించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అందరి సహకారం తతో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసిందని, ఎన్నికలలో సక్ర మంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ఎన్నికల సమాచారం ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.



# సమన్వయం, సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**-ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అందరిని అభినందించిన కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన జయశంకర్ జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వ హించడం చాలా సంతోషకరమని అన్నారు. పోలింగ్ సమయం 7నుండి సాయంత్రం 4గంటల వరకే అయినప్పటికీ ఓటర్లు పెద్ద ఎత్తున ఎండలను సైతం లెక్క చేయక ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని, అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే 3శాతం అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అన ధికారులను, జిల్లా ప్రజలను, పాత్రికేయులను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అభినందించారు.



# పట్టా భూముల పేరుతో ఇసుక అక్రమ రవాణా

*మొదటి పేజీ తరువాయి :*

లీజుకు తీసుకొని ఇసుక దందాను నడిపిస్తున్నారు. పేరుకు రెండు ఎకరాలు రైతులు వద్ద తీసుకొని అది అలాగే ఉంచి పక్కనే ఉన్న గోదావరిలో ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇసుక మేటలు వేసిన పట్టా భూమిలో సైతం ఆ ఇసుకను తరలించాలంటే తప్పనిసరిగా రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి అవసరం. పీసా చట్టాలకు లోబడి వారికి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ కొంతమంది ఇసుక మాఫీయా పట్టా భూములు గుట్టుగా లీజుకు తీసుకొని ఎటువంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అక్రమంగా నడుస్తున్నాయి కోట్ల రూపాయల ఇసుక దందా సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులకు పదెదన ఎత్తున ముడుపులు అందుతున్నాయని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా బహిరంగంగా ఇసుక రవాణా జరుగుతుంటే అధికారులు స్పందించిన పాపాన పోవనం లేదు. రేయం బవళ్ళు ఇసుక అక్రమ రవాణా నిరాటంకంగా జరుగుతోంది. గిరిజన సంఘాల సభ్యులు అధికారులకు కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఆయా శాఖల అధికారులు మాఫీయాను కట్టడి చేయకుండా చూసి చూడనట్లు వదిలిపెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా పట్టా భూముల పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**ములుగు అసెంబ్లీలో 69.66 శాతం పోలింగ్**
**స్ట్రాంగ్ రూం లకు ఈవిఎంలు తరలింపు**
**ములుగు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*

అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్టీ పరిధిలోని ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 69.66 శాతం పోలింగ్ జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు ఏజెన్సీ తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. మొత్తం ములుగు నియోజకవర్గంలో 2,33,191 మంది ఓటర్లకు గాను 1,62,443 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 83,337 ఉండగా, పురుష ఓటర్లు 79,097 వది, ఇతరులు 09 మంది ఓటు వేశారని ఆమె తెలి పారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో 65.94 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ఇలా త్రిపాఠి కృతజ్ఞతలు చెప్పారు. కాగా ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి మహబూ బాబాద్ జిల్లా కౌంటింగ్ కేంద్రం స్రాంగ్ రూంకు ఈవిఎం లను తర లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ లు ఉన్నారు.



## ఈనెల 20వరకు పాలీసెట్ దరఖాస్తు గడువు పెంపు

*జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :*

పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియచేశారు. పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు రూ.300 అపరాధ రుసుముతో ఈనెల 20వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాగా, పాలిసెట్ ప్రవేశ పరీక్షను ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మంత్రులను కలసిన పలువురు నాయకులు

*భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం బట్టి విక్ర మార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భూపా లపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణరావు ఆద్వర్యంలో పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. భూపాలపల్లి పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ ముంజాల రవిందర్‌గౌడ్, నాయకులు చల్లూరి సమ్మయ్య, బుర్ర కోంరయ్య, పిప్పాల రాజేందర్, బట్టు కర్నాకర్, బండి తిరుపతి గౌడ్, బండ అనిల్‌రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించారు.

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన పోలీస్ కమిషనర్

*వరంగల్ కలెక్టరేట్, మే 14, ప్రభాతవార్త :*



సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వేసిన ఓట్లకు సంబంధించిన ఈవిఎంలను వరంగల్‌లోని ఎనుమాముల వ్యవసాయ మర్కెట్లో భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను మంగళవారం వరంగల్ పోలీస్ కమి షనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేసిన మూడు అంచల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన భద్రత చర్యలపై క్షేత్రస్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు.

## ఈవీఎం, వివిపాట్లు భద్రపరచే గోదాము వద్ద 24గంటల పటిష్ట నిఘా

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈవీఎం, వివిపాట్లు భద్రపరచే గోదాము వద్ద 24గంటలు పటిష్ట నిఘా కొనసాగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాకేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను అనంతరం ఈవీఎం, వివి ప్యాట్ భద్రపరిచే గోదాము ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..సి మరియు డి కేటగిరీలకు చెందిన రిజర్వుడ్ ఈవిఎంలను, వివి ప్యాట్‌లను స్ట్రాంగ్ రూము నుండి ప్రధాన ఎన్నికల గోదాముకు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 244బాలెట్ యూనిట్లు, 84కంట్రోల్ యూనిట్లు అలాగే 130వివి ప్యాట్లను ఈవిఎం, వివి ప్యాట్ భద్రపరిచే గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి, తనిఖీ రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. గోదాం పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలు, ఏదేని వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు చిన్నాల ప్రవీణ్, కురేటి మునేందర్, అంబాల శ్రీనివాస్, పొల్గుణ రావు, తదితరులు పాల్గొన్నారు.

